## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:83 | శుక్రవారం అక్టోబరు 17 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

## కర్నూలు చేరుకున్న ప్రధాని మోడీ

### ఓర్వకల్లు విమానాశ్రయంలో ఘనస్వాగతం

ఒకరోజు పర్యటన కోసం ప్రధాని నరేంద్ర మోదీ గురువారం కర్నూలులోని ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా బరువు బాగా తగ్గిపోయావంటూ మంత్రి నారా లోకేశ్‌తో ప్రధాని నరేంద్ర మోదీ సరదా వ్యాఖ్యలు చేశారు. లోకేశ్‌తో మోదీ మాట్లాడుతూ గతసారి చూసినప్పటికంటే ఇప్పుడు చాలా బరువు తగ్గావు. త్వరలోనే మీ నాన్నలా తయారవుతావని వ్యాఖ్యానించారు. ఇక్కడి నుంచి మోదీ హెలికాప్టర్‌లో సున్నిపెంట చేరుకున్నారు. హెలికాప్టర్‌లో మోడీ వెంట సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వెళ్లారు. రోడ్డుమార్గంలో శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామి దర్శనానికి వెళ్లారు. మధ్యాహ్నం శ్రీశైల మల్లన్న క్షేత్రంలో దర్శించుకున్నారు. అనంతరం అక్కడి నుంచి హెలికాప్టర్‌లో నన్నూరుకు చరుకున్నారు. రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్' బహిరంగ సభకు హాజరయ్యారు.

పేజి 2లో ▶



## కేంద్ర ప్రభుత్వ పథకాల పేరుతో మోసం.. జర భద్రం: తెలంగాణ పోలీసు శాఖ




2లో

## వ్యూస్ మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా?: సీపీ సజ్జనార్



2లో

## శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మోడీ

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్వామికి రుద్రాభిషేకం పూర్ణకుంభంతో స్వాగతించి..ఆశీర్వించిన పండితులు

కర్నూలు పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం క్షేత్రాన్ని దర్శించుకున్నారు. అర్చకులు, ఆలయ అధికారులు ఆయనకు వేదోక్తంగా స్వాగతం పలికారు. భ్రమరాంబ, మల్లికార్జున స్వామివారికి మోదీ పూజలు చేశారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలలో రుద్రాభిషేకం, భ్రమరాంబదేవికి ఖడ్గమాల, కుంకుమార్చన పూజలు చేశారు. పూజల అనంతరం శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు.

పేజి 2లో ▶





**ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అయిన సందర్భంగా ఈ ఉత్సవాలు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరిగింది.**

## డిసెంబరు 1 నుంచి 9వరకు ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలు

హైదరాబాద్: డిసెంబరు 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన సందర్భంగా ఉత్సవాలు నిర్వహించాలని మంత్రి సమావేశంలో నిర్ణయించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రి వర్గ సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల అంశంలో తదుపరి కార్యాచరణపై చర్చ జరిగింది. సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ డిస్మిస్ కావడంతో తదుపరి కార్యాచరణపై చర్చించారు. న్యాయ నిపుణుల సూచనల మేరకు తదుపరి కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించారు. న్యాయ నిపుణుల అభిప్రాయాలతో రెండ్రోజుల్లో నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించినట్టు సమాచారం.

## నా సమస్య పరిష్కరిస్తామని పార్టీ పెద్దలు హామీ ఇచ్చారు: మంత్రి కొండా సురేఖ



2లో

## అబూజ్‌మాడ్..

### మావోల కంచుకోట కూలిన వేళ!



2లో

వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను రూపుమాపే లక్ష్యంతో కేంద్రం కఠిన చర్యలు తీసుకుంటోంది.

## అక్టోబర్ 18న తెలంగాణ బంద్ సక్సెస్ చేయండి..

### ఎమర్జెన్సీ సిరీస్ తప్పా..

### అందరి మద్దతు ఉంది..ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్లకోసం అక్టోబర్18న జరిగే తెలంగాణ బంద్? విజయవంతం చేయాలన్నారు బీసీ జేఏసీ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య. బంద్ కేవలం ఏఒక్కరికోసమో కాదు.. బీసీలందరి కోసం.. బీసీలందరూ పాల్గొనాలి.. ఈ బంద్ దారి తప్పొద్దు.. ఒక్క ఎమర్జెన్ఈ సిరీస్ తప్ప అన్ని విభాగాలు బంద్ లో పాల్గొంటాయి. శాంతియుతంగా బంద్ చేయాలని ఆర్ కృష్ణయ్య కోరారు.

పేజి 2లో ▶



## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓట్ల చోరీ పిటిషన్‌పై విచారణ ముగించిన హైకోర్టు



జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీత, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు సీజే ధర్మాసనం విచారణ ముగించింది.

పేజి 2లో ▶

## శంషాబాద్ విమానాశ్రయంలో రూ.2.37 కోట్ల విలువైన బంగారం స్వాధీనం

హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్రయంలో డీఆర్ఐ అధికారులు భారీగా బంగారం స్వాధీనం చేసుకున్నారు. కువైట్ నుంచి షార్జా మీదుగా హైదరాబాద్ వచ్చిన ఓ ప్రయాణికుడిని తనిఖీ చేయగా.. 7 బంగారు కడ్డీలు బయటపడ్డాయి. 1.8 కిలోల బరువున్న బంగారు కడ్డీల విలువ రూ.2.37 కోట్లు ఉంటుందని డీఆర్ఐ అధికారులు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు పేర్కొన్నారు.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# సంపాదకీయం

## సనాతనమా సామాజిక న్యాయమా

భారత ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై నిండు న్యాయస్థానంలో ఆయన విధి నిర్వహణలో ఉండగా జరిగిన బూటు దాడి అత్యంత ఆందోళనకరమైనది. దీని మీద దేశంలో ఆశించిన స్థాయిలో నిరసన వ్యక్తం కాలేదు. ముఖ్యంగా రాజ్యాంగ రక్షణ బాధ్యత గల ప్రభుత్వం నుంచి, పాలక పక్షం నుంచి తగిన స్థాయిలో ఖండన వెల్లడి కాలేదు. ఈ దాడి చేసిన లాయర్ రాకేశ్ కిశోర్ సనాతన ధర్మాన్ని ప్రస్తావించారు. దానిని కాపాడడమే తన దాడి ఉద్దేశమని స్పష్టం చేశారు. నేడు దేశాన్ని పాలిస్తున్నవారు అదే ధర్మానికి అండగా నిలబడినవారు కావడం ఇక్కడ గమనించవలసిన విషయం. తాను కూడా దళితుడనేనని 71 సంవత్సరాల రాకేశ్ కిశోర్ ప్రకటించారు. దళిత కోణానికి ఎక్కువ ప్రాధాన్యం లభించకుండా చూడడానికి ఈ దాడి చేయించినవారు అందుకు దళితుడినే ఉపయోగించారని భావించవచ్చు.

ఈ వివాదం నేపథ్యంలోకి వెళ్తే– ఖజురహోలో ముఖం తొలగించిన దేవతామూర్తి విగ్రహం తాను ఇష్టంగా ఆరాధించే విష్ణువు విగ్రహమనీ, దానిని పూర్వస్థితికి తీసుకువచ్చేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలనీ కోరుతూ రాకేశ్ దలాల్ అనే వ్యక్తి సుప్రీంకోర్టులో దావా వేశారు. ఈ విగ్రహం మధ్యప్రదేశ్‌లోని ఖజురహో సముదాయంలోని జవారి ఆలయంలో ఉన్నది. ఖజురహో ఐక్యరాజ్యసమితి విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ – యునెస్కో పరిధిలోనిది. మొగలాయీల కాలంలో దెబ్బతిన్నదని చెబుతున్న ఈ విగ్రహం శతాబ్దాలుగా భారత పురా సర్వే సంస్థ నిరాదరణకు గురి అవుతున్నదని పిటిషనర్ అభిప్రాయపడ్డారు. తమ ఇష్టదైవం పరిపూర్ణ విగ్రహాన్ని ఆరాధించడానికి భక్తులకు గల ప్రాథమిక హక్కును ఇది ఉల్లంఘిస్తున్నదని అన్నారు. దేశ పౌరులకు ఆరాధనా స్వేచ్ఛను హామీ ఇస్తున్న రాజ్యాంగం 25వ అధికరణ కింద జనహిత వ్యాజ్యాన్ని పిటిషనర్ దాఖలు చేశారు.

దీనికి సమాధానంగా 'ముఖం కోల్పోయిన పురాతన విగ్రహాన్ని అలాగే ఉంచవలసిన బాధ్యత తమపై ఉన్నదనీ, దాని స్థానంలో కొత్త దానిని చేర్చడం పురా సంపద పరిరక్షణ నియమాలనూ, ఆ మేరకు గల అంతర్జాతీయ వారసత్వ నిబంధనలనూ ఉల్లంఘించడమే అవుతుంద'నీ ఏఎస్ఐ స్పష్టం చేసింది. జస్టిస్ గవాయ్ సారథ్యంలోని ధర్మాసనం ఇదే విషయాన్ని విశదీకరించి పిటిషన్‌ను కొట్టివేసింది. దీనిని ప్రజాప్రయోజన వ్యాజ్యం అనడానికి బదులు ప్రచార ప్రయోజన వ్యాజ్యం అని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. 'మీరు గాఢమైన విష్ణుభక్తుడినని చెప్పుకుంటున్నారు కాబట్టి విగ్రహ పునరుద్ధరణకు ఆయన్నే ప్రార్థించండి' అని విచారణ సమయంలో పిటిషనర్‌ను ఉద్దేశించి జస్టిస్ గవాయ్ అన్నారని తెలిసింది. "సనాతన ధర్మాన్ని అవహేళన చేయడాన్ని సహించబోము" అని లాయర్ రాకేశ్ కిశోర్ బూటు విసురుతూ అరిచారు.

తనపై దాడి సమయంలో గవాయ్ మెచ్చుకోదగిన ప్రశాంతతను, పరిణతిని ప్రదర్శించారు. ఆయన తలచుకుంటే రాకేశ్ కిశోర్ అరెస్టుకు ఆదేశించి ఉండవచ్చు, ఆగ్రహోదగ్రులు కావొచ్చు. కాని కోపం తెచ్చుకోలేదు. తన పని తాను చేసుకుంటూ పోయారు. పైపెచ్చు "ఇటువంటి ఘటనలను పట్టించుకోవద్దు, మేమూ పట్టించుకోవడం లేదు, ఇటువంటివి నన్ను ప్రభావితం చేయజాలవు" అన్నారు. దాడి చేసిన వ్యక్తిపై ఎటువంటి చర్యా తీసుకోవద్దని కోర్టును ఆదేశించారు. అప్పటికీ పిటిషనర్ ఆధ్యాత్మిక విశ్వాసాలను, దైవ భక్తిని సీజేఐ అవహేళన చేశారనీ భక్తుల మనోభావాలను గాయపరిచారనీ ఆరోపించేవారు ఉంటారు. అత్యున్నత న్యాయస్థానం దేశ సెక్యులర్ మనుగడకు అభయమిచ్చే రాజ్యాంగానికి రక్షణ కోట. దేశంలోని ప్రార్థనాలయాలు స్వాతంత్ర్యం వచ్చిన నాటికి ఏ స్థితిలో ఉన్నాయో వాటిని అలాగే కొనసాగనివ్వాలని చెప్పుకున్న గాఢ సంకల్పానికి విరుద్ధంగా సాగుతున్న మతోన్మత్తత సమాజాన్ని విభజించి ఎంత అల్లకల్లోలాన్ని సృష్టిస్తున్నదో సీజేఐకి తెలుసు. అటువంటి మరో విపత్తు తలెత్తరాదన్న జాగరూకతతోనే పిటిషనర్‌ను నిరుత్సాహపరిచే వ్యాఖ్యలను ఆయన చేశారని బోధపడుతున్నది. విగ్రహాలను చెక్కేసి వాటి రూపు రేఖలను కప్పిపుచ్చి అన్యమత విగ్రహాలుగా మార్చడం గురించి చాలా చర్చ జరిగింది. బౌద్ధ విగ్రహాలను హిందూ దేవతల విగ్రహాలుగా మార్చారనే విమర్శ కొత్తది కాదు. ప్రస్తుత కేసులో విష్ణు విగ్రహంగా పిటిషనర్ పేర్కొంటున్న విగ్రహం కూడా బుద్ధ విగ్రహం అయి ఉంటే ఆశ్చర్యపోవలసినపని లేదని కొందరు మేధావుల అభిప్రాయం.

ఈ కేసులో పిటిషనర్ తన వాదనకు మద్దతుగా పేర్కొన్న రాజ్యాంగ అధికరణ 25 గురించి చూద్దాం. ఎటువంటి విశ్వాసాన్నైనా కలిగివుండే స్వాతంత్ర్యాన్ని భారత పౌరులకు ఈ అధికరణ ఇస్తున్నది. అలాగే శాంతిభద్రతలకు భంగం వాటిల్లని రీతిలో తన మతాన్ని అవలంబించే, దానిని ప్రచారం చేసుకునే స్వేచ్ఛనూ ప్రసాదిస్తున్నది. భారత రాజ్యాంగం 49వ అధికరణ జాతీయ ప్రాధాన్యం గల విగ్రహాలు, కళాఖండాలు, స్థలాలు మున్నగువాటిని కాపాడే బాధ్యతను ప్రభుత్వంపై ఉంచుతున్నది. తవ్వకాల్లో, ఇతరత్రా లభించిన విగ్రహాలను దొరికినవాటిని దొరికినట్టు భద్రపరచవలసిన బాధ్యత ఇందులో ఇమిడి ఉంది. వాటికి ఎటువంటి మార్పులు చేసినా సీజేఐ అన్నట్టు దానివల్ల వాటి సాధికారత దెబ్బతింటుంది. ఇది ఆర్టికల్ 49కి విరుద్ధం.

సర్వమత సమానత్వాన్ని కాంక్షించే రాజ్యాంగాన్ని విఫలం చేయించడానికి బీజేపీ పడుతున్న తాపత్రయం తెలిసిందే. సనాతనం కుల వ్యవస్థను పెంచి పోషించిందనీ, మెజారిటీ ప్రజలను శారీరక శ్రమకు పరిమితం చేసి, వారిని, స్త్రీలను విద్యకు, జ్ఞానానికి దూరంగా ఉంచిందనీ సామాజిక న్యాయవాదులు స్పష్టం చేస్తుండగా, సనాతనవాదులు అది ఎలా అబద్ధమో చెప్పలేకపోతున్నారు. కులవివక్ష, స్త్రీలపై అణచివేత అంతరించి దేశం ముందుకు పోవాలంటే సనాతనం వెనుకడుగు వేయాలి. దానిని కాపాడుకోవలసిన అవసరమేమిటో సనాతనవాదులు చెప్పలేకపోతున్నారు. దానికి బదులు ప్రగతివాదులపై దాడులకు సమకడుతున్నారు.

జస్టిస్ గవాయ్ ఇటీవల వియత్నాంలో ఒక సభలో మాట్లాడుతూ, కింది కులంలో పుట్టిన తాను రాజ్యాంగం వల్లనే సమానత్వాన్ని చవి చూసి పైకి వచ్చానని చెప్పుకున్నారు. ఇంత కాలానికి సనాతనాన్ని పునరుద్ధరించాలని కోరే శక్తులది పైచేయి అయింది. కింది కులాలకు అందిన ఈ సౌభాగ్యాన్ని వారికి దూరం చేసి దానిని నిర్మూలించాలని అవి చూస్తున్నాయి. సామాజిక దోపిడీని స్థిరపరచిన సంప్రదాయాన్ని, సనాతనాన్ని కనుమరుగు చేయడానికి అవసరమైన సాంస్కృతిక విప్లవం మన దేశంలో చోటుచేసుకోకపోవడమే ఇందుకు ముఖ్య కారణం. చైనాలో మావో తెచ్చిన సాంస్కృతిక విప్లవాన్ని ఎవరు ఎన్ని విధాలుగా విమర్శించినా అది తీసుకొచ్చిన సామాజిక చైతన్యాన్ని గుర్తించకుండా ఉండలేం. అది చైనా సమాజంలోని సంప్రదాయ సామాజిక శ్రేణులను, హెచ్చు తగ్గులను తొలగించింది. శతాబ్దాలుగా ఊడలు తన్నుకున్న ఫ్యూడల్ ఆధిపత్య వర్గాల కాడిని కిందికి దించి, వారికి ప్రశ్నించడం నేర్పి గ్రామీణుల చేతి ఆయుధమైంది. అంతవరకు ఉన్నతవర్గాల గుప్పెట్లోగల విద్య, జ్ఞానం ప్రజాపరం అయ్యేలా చేసింది. హేతువుకు, శాస్త్రీయ విద్యకు ప్రాణం పోసింది. మన దేశంలో కూడా అటువంటిది రెక్క విప్పుకోవాలి. సనాతన వాదుల ఉక్కు కౌగిట్లో రాజ్యాంగనీతి విలవిలలాడుతున్నది. దీని ఫలితమే సీజేఐపై బూటు దాడి.

## అక్టోబర్ 18న తెలంగాణ బంద్ సక్సెస్ చేయండి..

మొదటి పేజీ తరువాయి
సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో బీసీ జేఏసీకి మద్దతు ఇచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్‌కృష్ణయ్య మాట్లాడుతూ.. ఏ పార్టీలతో జేఏసీకి సంబంధం లేదు.. బీసీల బాగుకోసం కొట్లాడుతున్నాం.. ఎన్టీఆర్, కోట్ల విజయభాస్కర్ రెడ్డి హయాంలో పోరాటం చేస్తే కొంత న్యాయం జరిగిందన్నారు. ఆ స్ఫూర్తితో ఉద్యమం కొనసాగుతుందన్నారు.
ఎక్కువ మంది పేదలు బీసీల్లోనే ఉన్నారు.. వారి బాగుకోసమే ఉద్యమం కొనసాగుతోంది. బీసీలంటే చిన్నచూపు చూస్తున్నారు. 70యేళ్లుగా అన్యాయం, అవమానం జరుగుతూనే ఉంది.. బీసీలకు అన్యాయం జరిగితే భూకంపం సృష్టిస్తామన్నారు. రెడ్డి జాగృతి పోరాటం చేయాలి.. కానీ న్యాయంగా ఉండాన్నారు ఆర్ కృష్ణయ్య.
జనాభా ప్రకారమే హక్కులుండాలి.. అక్టోబర్ 18న బంద్ కు ఎమర్జెన్సీ సిరీస్ తప్పా అందరూ బంద్ కు సపోర్టు చేస్తున్నారు. బంద్ శాంతియుతంగా నిర్వహించాలి. రాజ్యాధికారం వచ్చే వరకు బీసీ పోరాటం ఆగదన్నారు ఆర్‌కృష్ణయ్య.
బీసీ జేఏసీ సభ్యులు జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఏ కోర్టు మాకు న్యాయం చేయడంలేదు.. కోర్టుపై మాకు నమ్మకంలేదు.. మోదీ, రాహుల్ గాంధీ నిర్ణయం తీసుకుంటే చాయ్ తాగినంత సమయంలో పరిష్కారం దొరుకుతుంది. కానీ వారు అలా చేయడం లేదు. అందరూ న్యాయం చేస్తామంటున్నారు కానీ అది ఎక్కడా కనిపించడం లేదు. నేతి బీరకాయ చందంగా మారింది బీసీల పరిస్థింది..బీసీలంటే ఏంటో చూపిస్తాం.. గ్రామాల్లో ఇప్పటికే బీసీ ఉద్యమం ఉపందుకుంటుంది. జేఏసీకి మంచి మద్దతు లభిస్తోందన్నారు జాజుల శ్రీనివాస్.
మరోవైపు బీసీ ఉద్యమానికి జర్నలిస్టుల తమ కలాన్ని ఆయుధాలుగా మార్చాలని కోరారు బీసీ జేఏసీ సభ్యులు దాసు సురేష్. మీడియా సంస్థలకు మూల స్తంభాలు బీసీలే.. బీసీల ఆత్మగౌరవ పోరాటానికి అండగా నిలవాలని – మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేశారు. అక్టోబర్18న జరిగే బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.

## నా సమస్య పరిష్కరిస్తామని పార్టీ పెద్దలు హామీ ఇచ్చారు: మంత్రి కొండా సురేఖ

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: తాజా పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో మంత్రి కొండా సురేఖ , ఆమె కుమార్తె సుస్మిత చర్చించారు. గత కొన్ని రోజులుగా తనకు సంబంధించి చోటు చేసుకుంటున్న పరిణామాలను వివరించారు. నిన్న రాత్రి తన ఇంటి వద్దకు పోలీసులు వచ్చిన సమయంలో చోటు చేసుకున్న డ్రామాను వారికి వివరించారు. భేటీ అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. " నా సమస్య పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. సెటిల్ చేస్తామని పార్టీ పెద్దలు చెప్పారు. మిగిలిన విషయాలు వారే చూసుకుంటారని భరోసాతో వెళ్తున్నా" అని మంత్రి సురేఖ తెలిపారు. గత కొన్ని రోజులుగా తనను, తన కుటుంబాన్ని టార్గెట్ చేసుకుని ఇబ్బంది పెడుతున్నారని నేతల వద్ద ప్రస్తావించినట్టు సమాచారం. డెక్కన్ సిమెంట్ యాజమాన్యం వ్యవహారంలో జరిగిన పరిణామాలు, వారితో జరిగిన చర్చలు, ఆ సంస్థ అక్రమాలు తదితర విషయాలన్నీ వివరించినట్లు తెలుస్తోంది.

# అబూఝ్‌మాడ్..

## మావోల కంచుకోట కూలిన వేళ!

మొదటి పేజీ తరువాయి
వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను రూపుమాపే లక్ష్యంతో కేంద్రం కఠిన చర్యలు తీసుకుంటోంది. ఈ పరిణామాలతో ఇటీవల కాలంలో పెద్దసంఖ్యలో మావోయిస్టులు లొంగిపోతున్నారు. ఈ క్రమంలోనే ఛత్తీస్‌గఢ్‌లోని అబూఝ్‌మాఢ్‌తోపాటు ఉత్తర బస్తర్‌ను మావోయిస్టు రహిత ప్రాంతంగా కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటించారు. దట్టమైన అడవులు, కొండలతో నిండిన అబూఝ్‌మాఢ్ ప్రాంతం ఒకప్పుడు మావోయిస్టులకు కంచుకోట. ఇన్‌ఫార్మర్ల నెపంతో అమాయక పౌరులపై దాడులు, రాజకీయ నేతలను లక్ష్యంగా చేసుకోవడం వంటివి సర్వసాధారణంగా జరిగేవి. స్థానికంగా ఎన్నికల నిర్వహణ సైతం సవాల్‌గా ఉండేది.
ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పుర్, దంతెవాడ, బీజాపుర్ జిల్లాలతోపాటు మహారాష్ట్ర గడ్చిరోలిలోని కొన్ని ప్రాంతాలు అబూఝ్‌మాఢ్ కిందికి వస్తాయి. అబూఝ్ అంటే 'అర్థం చేసుకోలేనిది'.. మాఢ్ అంటే 'కొండ'. ఎత్తయిన కొండలు, లోయలు, దట్టమైన అడవులతో కూడిన ఈ ప్రాంతాన్ని ఊహకందని కొండలుగా పిలుస్తారు. ఇక్కడ దాదాపు 220కు పైగా గ్రామాలున్నాయి. మురియా, గోండ్, అబూఝ్‌మాఢియా, హల్బా వంటి గిరిజన తెగలకు చెందినవారు ఇక్కడ నివసిస్తుంటారు. విముక్తి జోన్‌గా పిలిచే ఈ ప్రాంతంలోకి కొన్నేళ్ల క్రితం వరకు బయటి వ్యక్తులు ప్రవేశించకుండా ఆంక్షలు ఉండేవి. అయితే.. 2009లో రాష్ట్ర ప్రభుత్వం వాటిని ఎత్తివేసింది.
2011 జనాభా లెక్కల ప్రకారం అబూఝ్‌మాఢ్ ప్రాంతంలో 40 వేల జనాభా ఉంది. ఇక్కడ దాదాపు 90 శాతం ఏరియాలో రెవెన్యూ సర్వేనే నిర్వహించలేదట. స్థానిక పాఠశాలలన్నింటినీ మావోయిస్టులు గతంలో ధ్వంసం చేశారు. పాలనా విభాగాలు కూడా సరిగ్గా ఉండేవి కావు. ఇదివరకు వారానికి ఒకసారి మాత్రమే ప్రభుత్వ వైద్యుడు ఆయా గ్రామాల్లో పర్యటిస్తాడంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. 4 వేల చ.కి.మీ.ల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంతంలో అనేక చోట్ల మొబైల్ కనెక్టివిటీ లేదు. మావోయిస్టులు తలదాచుకునేందుకు, శిక్షణ శిబిరాలు నిర్వహించేందుకు అనువైన కేంద్రంగా పేరొందింది. భద్రతాదళాలు, మావోయిస్టుల మధ్య అనేక ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి.
మొదట్లో ఈ ప్రాంతంలో మావోయిస్టులదే పైచేయి ఉండేది. 2010లో దంతెవాడలో చోటుచేసుకున్న ఎన్‌కౌంటర్‌లో 76 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు అమరులయ్యారు. ఇదంతా గతం. ఇప్పుడు స్థానికంగా పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పదునైన వ్యూహాలతోపాటు డ్రోన్లు, అత్యాధునిక ఆయుధాల వినియోగం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి చర్యలతో భద్రతాబలగాలు అబూఝ్‌మాఢ్‌ను అష్టదిగ్బంధం చేశాయి. ఎక్కడికక్కడ ఫార్వర్డ్ ఆపరేషన్ బేస్‌లు నిర్మించాయి. ఛత్తీస్‌గఢ్‌లో గత 22 నెలల్లో 477 మంది మావోయిస్టులు మృతి చెందగా.. వందలాది మంది అరెస్టయ్యారు. మరో రెండు వేలమందికిపైగా లొంగిపోయారు. ఇలా ఒకప్పుడు వామపక్ష తీవ్రవాదానికి కంచుకోటగా నిలిచిన అబూఝ్‌మాఢ్‌ను మావోయిస్టు రహితంగా మార్చామని అమిత్ షా తాజాగా ప్రకటించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాల పేరుతో మోసం.. జర భద్రం: తెలంగాణ పోలీసు శాఖ

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వ పథకాల పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ పోలీసు శాఖ ప్రకటన జారీ చేసింది. వాట్సప్ గ్రూపుల్లో ఫేక్‌లింక్స్ పంపుతున్నారని.. కేంద్ర ప్రభుత్వ పథకాలంటూ ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ఆయా పథకాలకు అర్హత చెక్ చేసుకోవాలని.. తొందరపడి ఎవరూ లింక్‌లు క్లిక్ చేయొద్దని సూచించింది. కేవలం అధికారిక వెబ్‌సైట్లు మాత్రమే వాడాలని పోలీసులు తెలిపారు. అపరిచితులు పంపించే లింక్‌లు, మెసేజ్‌లకు స్పందించవద్దని పేర్కొన్నారు.

# శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మోడీ



మొదటి పేజీ తరువాయి
ఇక్కడి శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను తిలకించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శ్రీశైలం చేరుకున్నారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉదయం ప్రత్యేక విమానంలో కర్నూలు చేరుకున్న ప్రధాని.. అక్కడి నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి హెలికాప్టర్‌లో సున్నిపెంటకు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీశైలం వెళ్లారు. ఆలయానికి చేరుకున్న ప్రధానికి అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రధాని మోదీ శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. మల్లికార్జునస్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం ప్రధానికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనాననంతరం ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలంలో శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. రాజ దర్బార్ గోడలపై ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రను తెలిపే శిల్పాలను ఆసక్తిగా పరిశీలించారు. అక్కడి శివాజీ విగ్రహం వద్ద నమస్కరించారు. శివాజీ దర్బార్ హాల్, ధ్యాన మందిరాలను పరిశీలించారు. ధ్యానముద్రలో ఉన్న శివాజీ, అమ్మవారి విగ్రహాలను దర్శించు కున్నారు. అమ్మవారి విగ్రహానికి భక్తిశ్రద్ధలతో పుష్పాలను సమర్పించారు. ప్రధానితో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శివాజీ స్ఫూర్తి కేంద్రానికి వెళ్లారు. ఈ కేంద్రం నిర్వహణ బాగుందని ట్రస్టు నిర్వాహకులను ప్రధాని మోదీ అభినందించారు. అక్కడి నుంచి భ్రమరాంబ గెస్ట్‌హౌస్‌కు వెళ్లారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. సున్నిపెంట వద్ద సుమారు 1500 మంది సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## వ్యూస్ మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా?: సీపీ సజ్జనార్

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: వ్యూస్ మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా అని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ ప్రశ్నించారు. వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనర్లతో కొన్ని యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న ఇంటర్వ్యూలను ఉద్దేశిస్తూ ఎక్స్‌లో సజ్జనార్ పోస్ట్ పెట్టారు.
"చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ చేస్తూ సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారు? చిన్నారులు, యువతకి స్ఫూర్తినిచ్చే, ఆదర్శంగా నిలిచే వ్యక్తులను ఇంటర్వ్యూలు చేసి సమాజాభివృద్ధికి దోహదం చేయండి. అంతేకానీ.. ఇలాంటి వీడియోలు వారితో చేసి పిల్లలను పెడదోవ పట్టించవద్దు. గుర్తు పెట్టుకోండి.. ఇది బాలల హక్కుల ఉల్లంఘనే కాదు.. చట్టరీత్యా నేరం. ఇటువంటి చర్యలు పోక్సో, జువైనల్ జస్టిస్ చట్టాలను ఉల్లంఘించడమే. పిల్లలను ఇలాంటి కంటెంట్‌లో భాగం చేయడం వారిని వేధించడం కిందికే వస్తుంది.

### ఇలాంటి వీడియోలు కనిపిస్తే వెంటనే ఫిర్యాదు చేయండి

మైనర్లతో ఈ తరహా కంటెంట్ చేసే వారిపట్ల పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరిస్తుంది. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంది. తక్షణమే వీటిని తొలగించకున్నా.. భవిష్యత్తులో ఇలాంటి కంటెంట్ అప్‌లోడ్ చేసినా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తాం. సోషల్ మీడియాలో ఇలాంటి వీడియోలు మీ దృష్టికి వస్తే వెంటనే రిపోర్టు చేయండి. స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి. హెల్ప్‌లైన్ నంబర్ 1930కి గానీ.. జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండి. తల్లిదండ్రులుగా పిల్లలను పెంచడం మాత్రమే కాదు.. వారి బాల్యం, మానసిక ఆరోగ్యం, భవిష్యత్తును కాపాడటం కూడా మీ బాధ్యతే అనే విషయం మరిచిపోవద్దు" అని సజ్జనార్ పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓట్ల చోరీ పిటిషన్‌పై విచారణ ముగించిన హైకోర్టు

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీత, మాజీ మంత్రి కేటీఆర్ (%ఖు=%)దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు సీజే ధర్మాసనం విచారణ ముగించింది. పిటిషనర్లు చేసిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలిస్తున్నామని ఎన్నికల కమిషన్ తరఫు న్యాయవాది చెప్పినందున ప్రత్యేకంగా ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.
పిటిషనర్ల తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉన్నాయని.. ఇలా 1942కు పైగా ఓట్లను గుర్తించినట్టు కోర్టుకు తెలిపారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గానికి సంబంధంలేని 12వేలకు పైగా ఓట్లు జాబితాలో ఉన్నాయన్నారు. అనుమానాస్పద ఓట్లు, బోగస్ ఓట్లు, ఒకరికి ఒకటి కంటే ఎక్కువ ఓట్ల వివరాలను ఈ నెల 13న ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు.
ఎన్నికల కమిషన్ తరఫున దేశాయ్ అవినాశ్ రెడ్డి వాదనలు వినిపించారు. ఓటర్ల జాబితా నిరంతర ప్రక్రియ అని, 365 రోజుల పాటు ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణ జరుగుతూనే ఉంటుందని వివరించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి సంబంధించి ఓటర్ల జాబితాను ఈ ఏడాది జులైలో ప్రచురించి అభ్యంతరాలు కోరామని ఆయన కోర్టుకు తెలిపారు. అప్పుడు ఎలాంటి అభ్యంతరాలు రాలేదన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత పిటిషనర్లు అత్యవసర పిటిషన్ దాఖలు చేశారని, ఎన్నికల కమిషన్ అభ్యంతరాలను పరిశీలిస్తున్న సందర్భంలోనూ

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌళిక సదుపాయాలు కల్పించడంలో విఫలమైన ఎమ్మెల్యే

- 120 సర్వే నెం. ప్రభుత్వ భూమిని సర్వే చేయించలేని ఎమ్మార్వో
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.16) జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండల పరిధిలోని. కొండమడుగులోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థకు చేరుతున్నప్పటికీ వాటిని పేదలకు ఇచ్చే కాడ,అందులో మౌళిక సదుపాయాలు కల్పించే కాడ స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యాడని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు.గురువారం రోజున డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద పేదలతో జరిగిన సమావేశంలో చంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ మౌళిక సదుపాయాల కోసం స్థానిక ఎమ్మెల్యే



కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన నియోజకవర్గంలో నాలుగు కోట్ల రూపాయలతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్నచోట మౌళిక సదుపాయాల కోసం పనులు చేపట్టామని ప్రకటించాడే తప్ప,కొండమడుగులో ఇంచుమందం పని కాలేదని అన్నారు.తక్షణమే విద్యుత్తు, మంచినీళ్లు,డ్రైనేజీ,రోడ్లు వెంటనే పూర్తిచేసి ఆ 30 ఇండ్లు పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రామంలోని సర్వే నెం.120 లో గల ఏడు ఎకరాల ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దురాలు పెట్టి దారి సమస్యని పరిష్కరించాలని,సర్వేయర్ తో సర్వే చేయించాలని స్థానిక ఎమ్మార్వోతో సిపిఎం నాయకత్వం మాట్లాడినప్పటికీ రేపు,మాపు అని కాలయాపన చేస్తున్నారని అన్నారు.వెంటనే సర్వేయర్ తో సర్వే చేయించి,రెండో దశలో ఇండ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.సమావేశం అనంతరం ప్రజా పాలన సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామసభలో ఇండ్ల స్థలాలు,ఇండ్లు లేనటువంటి పేదలు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ఆన్లైన్లో నమోదు కానటువంటి వారు గ్రామపంచాయతీ వద్దకు వెళ్లి గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశం కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,శాఖ కార్యదర్శి ఎరుకలి బిక్షపతి,నాయకులు శివగల్ల పాండు,చీర నగేష్,ఎండి ఫక్రుద్దీన్,సొప్పరి జంగమ్మ, మీసాల వరలక్ష్మి,వాకిటి అంజమ్మ, సొప్పరి లావణ్య,అనరాసి మంజుల, రాంపల్లి లలిత, పెంటబోయిన ఉమాదేవి, పద్మ, భాగ్యమ్మ, అనరాసి మౌనిక,బందారి రాము, దాసరి సూర్యవతి, కొత్తపల్లి మంగ,సొప్పరి సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

# అతి వేగం... ట్రాక్టర్ బోల్తా పడి యువకుడి మృతి

జనసముద్రం న్యూస్, హుజురాబాద్ అక్టోబర్ 16

హుజురాబాద్ మండలం లో రాంపూర్ పెద్ద పాపయ్య పల్లి శివారులో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన తునికి యోబు అనే యువకుడు ఇసుక ట్రాక్టర్ నడుపుతున్నాడు. అతను విలాసాగర్ నుంచి పెద్ద పాపయ్య పల్లెకు ఇసుకను తరలించి అన్లోడ్ చేసిన అనంతరం తిరిగి తన స్వగ్రామం



రంగాపూర్ కు బయలుదేరాడు.ఈ క్రమంలో రాంపూర్ శివారులోకి రాగానే నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారిపై ట్రాక్టర్ ను యోబు అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వల్లే అదుపుతప్పిందని తెలుస్తుంది. వేగాన్ని నియంత్రించ లేకపోయినా ట్రాక్టర్ ఒక్కసారిగా రహదారి మీది నుంచి పక్కనే ఉన్న పొలాల్లోకి వెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ కింద పడిన డ్రైవర్ తీవ్ర గాయాలై సంఘటన స్థలంలోనే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న పోలీసులు తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని ట్రాక్టర్ కింద ఇరుక్కుపోయిన డ్రైవర్ మృత దేహాన్ని బయటకు తీశారు.ఈ దుర్ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. డ్రైవర్ మృతితో రంగాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి

# దీపావళి పండుగ నిర్ణయంపై భక్తులకు వివరణ

- దూప దీప నైవేద్య సంఘం మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి

జనసముద్రం న్యూస్ 16 అక్టోబర్ ఎల్కతుర్తి, మండలం

ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానం అర్చకులు, దూప దీప నైవేద్య సంఘం మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి దీపావళి పండుగ తేదీపై భక్తులకు స్పష్టతనిచ్చారు. స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరము, దక్షిణాయనము, అశ్వయుజ మాసము అమావాస్య సందర్భంగా దీపావళి పండుగ ఆచరణలో భక్తులు ఎలాంటి అయోమయం



చెందకుండా వివరణ అందజేశారు. సిద్ధాంతి మాట్లాడుతూ... అక్టోబర్ 20వ తేదీ (సోమవారం) రోజున మంగళహారతులు ఇచ్చుకొని, ధనలక్ష్మి పూజలు నిర్వహించి దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.అలాగే అక్టోబర్ 21వ తేదీ (మంగళవారం) రోజున సూర్యోదయ సమయానికే అమావాస్య తిథి ఉండటంతో, ఆ రోజు అమావాస్య తిథిని ప్రామాణికంగా తీసుకొని శ్రీ కేదారేశ్వర వ్రతములు ఆచరించాలి.బుధవారం రోజున ఉదయం 9 గంటల వరకు (అక్టోబర్ 22) భక్తులు శ్రీ కేదారేశ్వర నోము ఎత్తుకోవచ్చని తెలిపారు. సిద్ధాంతి మరో ముఖ్యమైన అంశాన్ని వివరించారు. ఈ సంవత్సరం స్వాతి నక్షత్రం లేని కారణంగా కొత్త నోములు చేయడం లేదా పడిపోయిన నోములు పూరించడం సాధ్యంకాదని తెలిపారు. భక్తులు ఈ సూచనలను పాటిస్తూ శాస్త్రోక్తంగా దీపావళి పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# చిగురుమామిడి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన విజెయ్ కుమార్...

- ఘన స్వాగతం పలికిన మండల పరిషత్ ఉద్యోగులు..
- శుభాకాంక్షలు తెలిపిన నాయకులు..

చిగురుమామిడి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 16.



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ఎంపీడీవో గా తూపట్ల విజయ్ కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో మధుసూదన్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయగా ఆ స్థానంలో విజయ్ కుమార్ బాధ్యతలు తీసుకున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిమ్మాపూర్ నుండి డిప్యూటేషన్ పై జమ్మికుంటలో విధులు నిర్వహిస్తూ చిగురుమామిడికి అధికారులు ఆదేశాల మేరకు వచ్చినట్టు చెప్పారు.మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని మండల ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ కోరారు.గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.చిగురుమామిడి ఎంపీఓగా కిరణ్ కుమార్ బాధ్యతలు తీసుకున్నారు.కిరణ్ కుమార్ గతంలో చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో కార్యదర్శిగా పనిచేసే పలు గ్రామాలు అభివృద్ధికి కృషి చేశారు.బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోను మండల పరిషత్ ఉద్యోగులు,కారోబార్ లు కలసి శుభాకాంక్షలు తెలిపారు.చిగురుమామిడి ఎంపీడీవో గా విజయ్ కుమార్,ఎంపిఓగా కిరణ్ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఇందుర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చింతపూల నరేందర్ పటేల్,మాజీసర్పంచ్ పుల్లూరి రాజు,హుస్నాబాద్ ఏఎంసి డైరెక్టర్ బొడిగె పరశురాములు గౌడ్,చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అందే సురేష్ లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# పెన్షనర్ల బకాయిలు చెల్లింపునకు రాజీలేని పోరాటం
## టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

జగిత్యాల అక్టోబర16 జన సముద్రం జిల్లా ప్రతినిధి



పెన్షనర్ల బకాయిలు చెల్లింపులకు రాజీలేని పోరాటం చేస్తున్నామని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు.జిల్లా కేంద్రం లో టిపిసిఏ జిల్లా స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా హరి అశోక్ కుమార్ పాల్గొని పలువురు రిటైర్డ్ ఉద్యోగులకు, అధికారులకు సభ్యత్వం ఇస్తూ వారిని సన్మానించారు. పెన్షనర్స్ వాయిస్ పత్రికలను ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ 2024 మార్చి నుంచి ఇప్పటి వరకు ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగుల, ఉపాధ్యాయుల,అధికారుల పెన్షనరీ ప్రయోజనాల బకాయిలు అందక పెన్షనర్లు పలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి సి హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాతం, ఉపాధ్యక్షులు వెల ముల ప్రకాష్ రావు,ఎం.డీ.యాకూబ్, సంయుక్త కార్యదర్శులు కట్ట గంగాధర్, విఠల్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, ధర్మపురి అధ్యక్షులు కే.గంగాధర్, మల్యాల అధ్యక్షులు ఎం.డీ.యాకూబ్,మెట్ పల్లి అధ్యక్షులు మురళి,రాయికల్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు, మధు సూదన్ రావు,వీరారెడ్డి, కరుణ,విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహానికి నివాళులర్పించిన బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.16) జనసముద్రం న్యూస్



బీబీనగర్ పట్టణ చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పిట్టల అశోక్ సోదరుడు పిట్టల బాలరాజ్ అనారోగ్యంతో మరణించగా, వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు తంతరపల్లి అంజయ్య గౌడ్,మంచాల రవికుమార్,నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,బద్ధం శేఖర్ రెడ్డి,దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,అమృతం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు కాఫేడ్ సంస్థ చేయూత

జనసముద్రం న్యూస్ వెంకటాపురం, అక్టోబర్ 16:




ములుగు జిల్లా నూగూర్ వెంకటాపురం మండలంలోని మారుమూల గ్రామ ప్రాంతాల్లో వరద ప్రభావిత కుటుంబాలకు కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ సహాయహస్తం అందించింది. ఈ సందర్భంగా సంస్థ ఆధ్వర్యంలో సుమారు 350 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, తహసీల్దార్ వేణుగోపాల్, హాజరయ్యారు. తహసీల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ, కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ పేద, బడుగు, బలహీన వర్గాలకు అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తోంది. భవిష్యత్తులో ఇంకా సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నాం అన్నారు. సీఐ ముత్యం రమేష్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజల సంక్షేమం కోసం కాఫేడ్ సంస్థ కృషి అభినందనీయమైనది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ గొంది కామేష్, యానిమేటర్లు ప్రశాంత్, నరేష్, ప్రసాద్, ఇందిరా, సుజల, పద్మ, భాస్కర్, స్వరూప, రమాదేవి, కిషోర్, టిఆర్ఎస్ నాయకుడు గుడపర్తి నరసింహామూర్తి, కాంగ్రెస్ నాయకుడు మురళి, ఫాదర్ ఇనరెడ్డి, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద పనిముట్లు మంజూరు

- రైతులు అక్టోబర్ 26 వరకు దరఖాస్తులు సమర్పించాలి
- ఎం ఏ ఓ రాజ్ కుమార్

జనసముద్రం న్యూస్ 16 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం



ఎల్కతుర్తి మండలానికి వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద పలు వ్యవసాయ పనిముట్లు మంజూరైనట్లు మండల వ్యవసాయాధికారి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.ఈ పథకం కింద మొత్తం బ్యాటరీ పంపులు 154, రోటవేటర్లు 8, విత్తనం,ఎరువు వేసే యంత్రం 1, కల్టివేటర్లు 11, ఒడ్డు వేసే పరికరం 1, కలుపు తీసే యంత్రం 1, బ్రష్ కట్టర్లు 2, పవర్ టిల్లర్ 1, బేలర్ 1 మంజూరు అయ్యాయి. ఇవి అందుబాటులో ఉన్నందున రైతులు రేపటినుండి అక్టోబర్ 26వ తేదీ వరకు తమ దగ్గరలోని రైతు వేదిక వద్ద దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపింది. మరిన్ని వివరాల కోసం సంబంధిత క్లస్టర్ ఏఈఓ (అసిస్టెంట్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్) ను సంప్రదించాలని అధికారుల సూచన.

# గొల్లపెల్లి తహసిల్దార్ కార్యాలయం ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల అక్టోబర్ 16 జన సముద్రం జిల్లా ప్రతినిధి



నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్,గొల్లపెల్లి మండల తహసిల్దార్ ఎండి మాజీద్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాలలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవతకలు జరిగాయని నిరసిస్తూ

జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (అక్టోబర్16)



మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత టి. జీవన్‌రెడ్డి జగిత్యాల మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆందోళనకు దిగారు. జీవన్‌రెడ్డి ఆందోళనకు వస్తున్నారని సమాచారంతో కార్యాలయానికి తాళాలు వేసుకుని లోపల విధులు నిర్వహించారు.. కాంగ్రెస్ శ్రేణుల ఆందోళనతో పోలీసులు భద్రత ఏర్పాటు చేశారు..

# త్రిబుల్ ఆర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

- సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామూహిక నిరసన దీక్ష - వంటావార్పు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**సిపిఎం పిలుపు**



**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.16) జనసముద్రం న్యూస్ భువనగిరి: -**
రీజనల్ రింగ్ రోడ్డులో (త్రిబుల్ ఆర్) భూములు కోల్పోతున్న నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని,ఆలైన్మెంట్ ను మార్చాలని,భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని,ఈ నెల 17న సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సామూహిక నిరసన దీక్ష - వంటావార్పు పెద్ద ఎత్తున రైతులు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మ,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు.గురువారం రోజున భువనగిరి మండల పరిధిలోని ఎర్రంబల్లి గ్రామంలో రీజనల్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులతో కలిసి కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహఅంజయ్య పాల్గొని మాట్లాడుతూ గ్రామ సభలు నిర్వహించకుండా, భూమి సేకరణలో స్పష్టతనివ్వకుండా బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తే రైతుల నుండి తీవ్రమైన ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్మించ తలపెట్టిన రీజనల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ అశాస్త్రీయంగా ఉన్నదని విమర్శించారు.ఇప్పటికైనా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏకపక్షంగా రూపొందించిన అలైన్మెంట్లు మార్చాల్సిందేనని డిమాండ్ చేశారు.ముందు నిర్ణయించిన ప్రకారం 40 కిలోమీటర్ల దూరంలో రూపొందించిన మొదటి అలైన్మెంట్ అమలు చేయాలని సూచించారు. మంత్రుల, ఎమ్మెల్యేల,పెట్టుబడిదారుల,రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూములు కాపాడడానికి అలైన్మెంట్ మార్చారని వారు విమర్శించారు.100 మీటర్ల వెడల్పుతో రోడ్డును నిర్మించాలని హెచ్ఎండీఏ నోటిఫికేషన్ ఇచ్చిందని,రైల్వే ట్రాక్ కోసం మరొక 40 అడుగుల వెడల్పుతో రోడ్డును పెంచుతామని ప్రభుత్వం చెబుతున్నదని తెలిపారు.ఇంతకు ముందు మొదటి అలైన్ మెంట్ తయారుచేశారనీ,తర్వాత దాన్ని మార్చి రెండోసారి ఆలైన్మెంట్,ఇప్పుడు మూడో అలైన్మెంట్ను తయారుచేసి విడుదల చేశారని ఇందులో రాజకీయ అండదండలు, డబ్బు, పలుకుబడి ఉన్న వారి భూముల జోలికి వెళ్లకుండా ఎకరం,రెండు, మూడెకరాలున్న చిన్న,సన్నకారు రైతులకు సంబంధించిన భూములున్న ప్రాంతాన్నే రింగ్ రోడ్డు కోసం తీసుకుంటున్నట్లుగా పెద్దఎత్తున ఆరోపణలొస్తున్నాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా 2013 చట్టం ప్రకారం గ్రామ సభలు పెట్టాలని,భూమికి భూమి ఇవ్వాలనీ,మార్కెట్ రేటుకు మూడింతలు అదనంగా చెల్లించాలనే డిమాండ్స్ తో ఈనెల 17వ తెదీన నిర్వహిస్తున్న నిరసన దీక్ష - వంటావారపు కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ కూలీలు,వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నిర్వాసితులు గొర్ల వైకుంఠం, గొర్ల రాములు,నోముల యాదగిరి, అన్నపర్తి నరసింహ,అన్నపర్తి వెంకటేష్,అన్నపర్తి సురేష్, సిరికొండ భూమయ్య,అన్న మపర్తి ప్రమోద్, నల్లవళ్ళు చంద్రమౌళి, సిరికొండ ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ చేపట్టిన 'బంద్ పర్ జస్టిస్' రాష్ట్ర బందుకు అందరూ సహకరించాలి



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 16**
మల్కాజిగిరి బీసీ రిజర్వేషన్ సాధనకు వివిధ బీసీ సంఘాలతో ఏర్పడిన బిసి ఐక్య కార్యాచరణ కమిటీ (బిసి జేఏసీ )'బంద్ పర్ జస్టిస్ 'పేరుతో ఈ నెల 18 రాష్ట్ర బందుకు అన్ని వర్గాల వారు సహకరించి విజయవంతం చేయాలని మల్కాజిగిరి అఖిలపక్షం ఆధ్వర్యంలో వినాయక్ నగర్ లోని సంతోష్ మాత టెంపుల్ వద్ద సన్నాహక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీకే మహేష్ సునీత రామ్ యాదవ్ మేకల రామ్ యాదవ్ టిడిపి నాయకులు బత్తిని నరసింహా గౌడ్ ఒగ్గు చంద్రశేఖర రావు కరణం గోపి సిపిఐ నాయకులు కాసర్ల నాగరాజు జనసేన నాయకులు జీనుకుంట్ల రమేష్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు జోగు శ్రీనివాస్ పేపర్ శ్రీను బిక్షపతి పటేల్ బీసీ నాయకులు పిట్టల భాస్కర్ కే సంపత్ రాజు గౌడ్ రామాచారి కే అశోక్ తదితరులు పాల్గొన్నారు

# సిగ్మా హాస్పిటల్లో వ్యక్తి మృతిపై హాస్పిటల్ యాజమాన్యాన్ని విచారించిన జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్



**జగిత్యాల అక్టోబర్ 16 జన సముద్రం జిల్లా ప్రతినిధి**
రాయికల్ పట్టణానికి చెందిన బైరి లక్ష్మణ్ అనే వ్యక్తి ఆగస్టు 23వ తేదీన జగిత్యాలలోని సిగ్మా హాస్పిటల్ లో హృదయ సంబంధ వ్యాధితో చికిత్స తీసుకుంటూ మృతి చెందాడు. దీనికి సంబంధించి జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాసు ను ఎంక్వైరీ ఆఫీసర్ గా నియమించగా, గురువారం స్థానిక మోతే వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విచారణ చేపట్టారు. ఈ విచారణ సందర్భంగా ఆరోగ్య శ్రీ తరపున డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్,సిగ్మా హాస్పిటల్ యాజమాన్యం,సిబ్బంది హాజరయ్యారు.కార్డియాలజీ నిపుణులు అనివార్య కారణాలవల్ల విచారణకు హాజరు కాలేదని తెలిపారు. వారిని విచారించి నివేదికను జిల్లా వైద్యాధికారికి సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ సురేష్,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్.స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ రంగ కార్మికులు ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 16**
మహబూబాబాద్ జిల్లా లో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న దినసరి కార్మికులు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా లభించే న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సంస్థ పారా లీగల్ వాలంటీర్లు కోరారు. మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయమూర్తి ఎస్ శాలిని ఆదేశాల మేరకు సంస్థ పారా లీగల్ వాలంటీర్లు మేకల శ్రీనివాస్ కె యుగంధర్లు గురువారం ఉదయం స్థానిక నెహ్రూ సెంటర్ లో భవన నిర్మాణ రంగ కార్మికులకి భీమా సౌకర్యం గురించి వివరించారు. నూట పది రూపాయలు మీసేవ సెంటర్ ద్వారా ప్రభుత్వానికి చెల్లించి కార్మిక శాఖ వద్ద భీమా నమోదు చేసుకుంటే ఐదు సంవత్సరాల పాటు వర్తిస్తుందని వారు తెలిపారు. దీనికి సంబంధించి కార్మికుల ఆధార్ కార్డు ఫోటో బ్యాంకు ఖాతా వివరాలను నమోదు చేయించుకోవలసి ఉంటుందన్నారు. రెక్కాడితే డొక్కాడని కార్మికులు ఎవరైనా ఒక రోజు సమయం దీనికి కేటాయించే పరిస్థితి లేనట్లయితే న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్లు వారికి ఉచితంగా సహాయం అందిస్తారని తెలిపారు కావున ఈ అవకాశాన్ని నిర్మాణరంగ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పోలీసుల ఆరోగ్య సంరక్షణ నిమిత్తం హెల్త్ క్యాంప్ నిర్వహణ: సీఐ భాస్కర్ రెడ్డి




**కుషాయిగూడ , అక్టోబర్ 16 జనసముద్రం న్యూస్..**
ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సిబ్బంది కి ఆరోగ్య సంరక్షణ నిమిత్తం గురువారం తులసి లైఫ్ లైన్ హాస్పిటల్, సోలిస్ హాస్పిటల్, ఎస్బిఐ లైఫ్ వారి ఆద్వర్యంలో పోలీసులకు రక్త పరీక్షలు, కంటి, దంత, గుండె సంబంధిత టెస్టులను నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, ఎస్సైలు సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, వెంకన్న , సునీల్ రెడ్డి, సాయిలు, సతీష్ ,విజయ,తోపాటు పోలీస్ సిబ్బంది, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీ సీ లకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% శాతం రిజర్వేషన్ కల్పించాలి

- బీసీ జేఏసీ ఆధ్వర్యంలో హుజురాబాద్ అంబేద్కర్ కూడలి వద్ద నిరసన



**జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ అక్టోబర్ 16**
బీసీల 42% రిజర్వేషన్ కొరకు తెలంగాణ ప్రభుత్వము సుప్రీంకోర్టులో దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ సుప్రీంకోర్టుచే తిరస్కరించబడినందున రాష్ట్ర ప్రభుత్వం తాము ఎన్నికల సమయంలో కామారెడ్డిలో బీసీలకు 42% రిజర్వేషన్ డిక్లేర్ చేసిన వాగ్దానం ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని బీసీల ఐక్యవేదిక హుజరాబాద్ బీసీ జేఏసీ నాయకులు పట్టణంలోని స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ నాయకుడు తెలంగాణ బీసీ సిటిజన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ చట్ట ప్రకారము బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ఆనాడు వాగ్దానం చేసిన ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించుకునే అంతవరకు తమ పోరాటము రోజురోజుకు ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అక్కరకు రాని జీవోల ద్వారా కాకుండా చట్టబద్ధతను కల్పించి బీసీలకు 42 శాత రిజర్వేషన్ స్థానిక సంస్థలలో కల్పించి తామిచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ రిజర్వేషన్ సాధించుకునే అంతవరకు తాము నిరంతరము పోరాడుతాం అని ఈ సందర్భంగా వారు తెలియచేశారు. ఈ యొక్క నిరసన కార్యక్రమంలో తెలంగాణ బీసీ సిటిజన్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సందేల వెంకన్న ,సహాయ కార్యదర్శి ఉప్పు శ్రీనివాస్ ,బీసీ ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇప్పకాయల సాగర్ ,బీసీ నాయకులు మార్త రవీందర్, అల్ల కేశవులు, పంజాల తిరుపతి గౌడ్, చిట్టెంపల్లి నాగరాజు, కందుకూరి భాస్కర్, జూపాక శివమణి గోస్కుల మధుకర్, గొర్రె వేణి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన బొక్క జైపాల్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.16) జనసముద్రం న్యూస్**
భువనగిరి శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి వద్ద సితార ఫంక్షన్ హాల్ లో బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ నాయకులు తొర్రి హరికృష్ణ - వైశాలిని ల కూతురు బారసాల వేడుకకు హాజరై చిన్నారి ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,మాజీ ఉపసర్పంచులు బద్ధం శేఖర్ రెడ్డి,బానోత్ నరేందర్ నాయక్,బిఆర్ఎస్ నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ.




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 16**
ఆరోగ్యమే మహాభాగ్యమని, అందుకు సిపిఆర్ పద్ధతి ఒక ముఖ్యమైన ప్రక్రియ అని, ఈ పద్ధతిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నటువంటి వ్యక్తికి పునర్జన్మ నిచ్చు విధానమే ఈ సిపిఆర్ పద్ధతి అని, ఈవిధానంపై న్యాయశాఖ ఉద్యోగులలో అవగాహన కల్పించాలన్న ఉద్దేశ్యం అభినందనీయమని, అందుకు ప్రభుత్వ నర్సింగ్ కళాశాల మహబూబాబాద్ వారి సౌజన్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ వారు ఈ రోజు జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ ఈ విధంగా చెప్పారు. ఈ పద్ధతిలో ఆగిపోయి లయతప్పిన గుండెను తిరిగి పని చేయించుటకు అవలంబిస్తున్న ఈ పద్ధతి అద్భుతమైనదని, ఈ విధానంలో అనేకమందికి ఆగిపోయిన గుండెను తిరిగి గాడిలో పెట్టడం గురించి మనం వింటున్నామని, ఈ విధానంపై న్యాయశాఖ ఉద్యోగులు, న్యాయవాదులు, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్స్ కు ప్రత్యక్ష పద్ధతిలో అవగాహన కల్పించడం మహాభాగ్యం మని, ఈ సందర్భంగా జడ్జి చెప్పారు ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ శాలిని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ స్వాతి మురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణ తేజ్ జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

# పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహణ



**చింతపల్లి, అక్టోబర్ 16 (జన సముద్రం న్యూస్)**
పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, ఐసీడీఎస్ చింతపల్లి ప్రాజెక్ట్ సీడీపీఓ సక్కుబాయి ఆధ్వర్యంలో చింతపల్లి మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పోషణ మాసం సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీడీపీఓ సక్కుబాయి మాట్లాడుతూ, పోషణ మాసం ద్వారా ప్రజల్లో పోషణ యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడమే లక్ష్యమని తెలిపారు. చిరుధాన్యాలు, ఆకు కూరలు, కూరగాయల వినియోగం గురించి వివరించి, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలన్నారు.1000 రోజుల ప్రాముఖ్యత, రక్తహీనత నివారణ, ఒబెసిటీ సమస్యలపై కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత , మెడికల్ ఆఫీసర్ శ్రీదేవి , సూపర్వైజర్లు పర్వతి, సుగుణ, అంజమ్మతో పాటు మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు



**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.16) జనసముద్రం న్యూస్**
భువనగిరి శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి వద్ద సితార ఫంక్షన్ హాల్ లో గూడూరు గ్రామ వాస్తవ్యులు తొర్రి హరికృష్ణ కూతురు బారసాల వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీబీనగర్ మండల మాజీ ఎంపీపీ,జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.

## మూడేళ్లయినా భద్రాచలం రామాలయంలో ఆస్థాన పురోహితున్ని నియమించరా?

- రామాయణంలో వశిష్టునికి ఎంత ప్రాధాన్యం ఉన్నదో భద్రాచలం రామాలయంలో ప్రధాన పురోహితునికి అంతే ప్రాధాన్యత ఉంటుంది. వెంటనే నియమించాలని పురోహితుల విజ్ఞప్తి.

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 16**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ప్రధాన ఆస్థాన పురోహితుని పోస్టు అత్యంత ప్రధాన్యమైనది రామాలయంలో నిర్వహించు(క్రైంకర్యాలు) కార్యక్రమాలు ఎప్పుడు నిర్వహించాలో ఆస్థాన పురోహితుడు తెలియ చేయటం వందల సంవత్సరాలుగా నడుస్తున్న ఆచారం. రామాలయం లో సుప్రభాతంతో కార్యక్రమాలు ప్రారంభమై ఆస్థాన పురోహితుని ద్వారా శ్రీ సీతారామచంద్ర మహా ప్రభువువారికి పంచాంగ శ్రవణం ద్వారా ప్రతిరోజు తిథి వార నక్షత్ర మొదల గు పంచాంగ విశేషాలను స్వామివారికి తెలియజేయడం జరుగుతుంది. తద్వారా గ్రామస్తులు, భక్తులు కూడా ఈ పంచాంగ శ్రవణం ద్వారా తమ నిత్య కార్యక్రమాలు చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. స్వామివారి అభిషేకం, సహస్ర, అష్టోత్తర శత నామార్చనలు, నిత్య కళ్యాణం, మొదలగు ప్రతినిత్యం జరుగు స్వామివారికైంకర్యాలకు పురోహితుడు ప్రధాన భూమిక పోషిస్తారు. అలాగే శ్రీరామనవమి, వైకుంఠ ఏకాదశి మొదలగు ఉత్సవ పర్వదినాలలో ప్రధాన పురోహితుని అవసరం ఎంతో ఉన్నది. రామాయణంలో వశిష్టుని పాత్ర ఎంత ప్రాధాన్యమైనదో భద్రాచలం రామాలయంలో ప్రధాన పురోహితుని పాత్ర అంత ప్రాధాన్యత సంతరించుకున్నది. రామాలయంలో 2022 జూన్ నెలాఖరు లో ప్రధాన పురోహితులు రిటైర్అయినారు. 3 సంవత్సరాలు దాటినా ప్రధాన పురోహితుని పోస్ట్ ఫిలప్ చేయకపోవడం భావ్యం కాదని రామభక్తులు ఆవేదన చెందుతున్నారు ప్రధాన పురోహితుని పోస్టును వెంటనే ఫిలప్ చేయమని గత మూడేళ్లుగా పురోహిత సంఘాలు విజ్ఞప్తులు చేస్తున్నా పిలప్ చేయక పోవడం వెనక ఎవరి హస్తంఉన్నదోఅని భక్తులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఆస్థాన పురోహితుని వెంటనే నియమించాలని పురోహిత సంఘాలు కోరుతున్నాయి.

## కంటోన్మెంట్ బోర్డు మీటింగ్లో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 16**




మల్కాజిగిరి: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మీటింగ్లో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్. కంటోన్మెంట్లో 100 ఏళ్ల క్రితం ఈ కంటోన్మెంట్ లో పనిచేసే వాళ్లు 99 సంవత్సరాల లీజు ప్రకారం 60 గజాలలో ఇల్లు కట్టుకున్నారు. ఆ లీజులో ఇల్లు కట్టుకున్న వారికి పర్మినెంట్ గా ఇళ్ళు మంజూరు చేయాలని మంత్రి గారికి దరఖాస్తు పెట్టాము. కంటోన్మెంట్లో అక్కడక్కడ పేదవారు రోడ్డు పక్కన చిన్న చిన్న హెూటల్స్ పని చేసేవారు, బాటిల్స్ అమ్ముకునేవారు షెడ్లు వేసుకొని బతుకుతున్నారు. కంటోన్మెంట్ బోర్డ్ వారు నోటీసులు ఇవ్వకుండా సామాన్లు తీసుకునే సమయం ఇవ్వకుండా షాప్స్ అన్ని కూలగొట్టి వారిని ఇబ్బంది పెడుతున్నారు. కంటోన్మెంట్ భూమి కావచ్చు కానీ అది ప్రజల భూమి. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న... ఆ భూములు ప్రజలవే కదా. జూబ్లీ బస్టాండ్ పక్కన షాపులు కూలగొట్టడం పై నేను నిరసన వ్యక్తం చేశాను. పేదవారిని ఇబ్బంది పెట్టే చర్య మంచిది కాదు. ఏలా పడితే అలా పర్మిషన్ ఇచ్చి కంటోన్మెంట్ అంతా పాడైపోయింది మరోసారి అలాంటి పరిస్థితి తీసుకురావద్దనిచెప్పాము. ప్రజా ప్రతినిధులకు ఏం సంబంధం అని కంటోన్మెంట్ సీఈవోమాట్లాడుతున్నారు...? అవి కళ్ళు నెత్తికెక్కి మాట్లాడిన మాటలు. అధికారులు వస్తుంటారు పోతుంటారు కానీ ప్రజల మధ్య ఉండేది ప్రజా ప్రతినిధి కదా. రూల్స్ కు విరుద్ధంగా ప్రజలను వేధించే ప్రయత్నం చేసినా.. పర్మిషన్ ఇచ్చినా.. అడ్డుకునే వాడు, ఆపేవాడు ప్రజాప్రతినిధి. కంటోన్మెంట్లో ఏంజరుగుతుందో ఒక డీటెయిల్ రిపోర్ట్ రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ గారికి ఇచ్చి ఇలాంటివి జరగకుండా చూడడానికి నా వంతు ప్రయత్నం చేస్తాను.

## 18న రాష్ట్ర బందును విజయవంతం చేయండి

- కాసర్ల నాగరాజు సి.పి.ఐ.జిల్లా కౌన్సిల్ సభ్యులు పిలుపు

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 16**



మల్కాజిగిరి 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం బీసీ జేఏసీ ఇచ్చిన ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర బందుకు భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ) సంపూర్ణ మద్దతు తెలిపిందని సి.పి.ఐ .జిల్లా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కౌన్సిల్ సభ్యులు కాసర్ల నాగరాజు అన్నారు ,పార్టీలకు అతీతంగా బీసీ శ్రేణులు పాల్గొని బీసీల ఐక్యతను చాటాలని కాసర్ల నాగరాజు ఒక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కుల గణన సర్వే నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపిన స్పందించలేదని శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపిన ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయి అన్నారు ,బిజెపి కులతత్వ మనువాద పార్టీ అయినందున కుల వ్యవస్థ అసమానతలు ఉండాలని మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు రావలసిన హక్కులన్నీటిని కాలరాస్తుందని ఆరోపించారు, బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని దేశానికి వినిపించడం కోసమే ఈనెల 18న బందు జరుగుతుందని ఈ బందుకు అఖిలపక్ష రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించాలని బీసీ ఉద్యమం వ్యక్తుల కోసం కాదని బీసీ వ్యవస్థ మేలు కోసం జరిగే ఈ బందుకు వ్యాపార వాణిజ్య విద్యాసంస్థలు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బందుకు సహకరించాలని నాగరాజు విజ్ఞప్తి చేశారు

## నాయక్ నగర్ డివిజన్లో రూ.85 లక్షల నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 16**



మల్కాజిగిరి నియోజకవర్గం లోని వినాయక్ నగర్ డివిజన్లో వర్షపు నీటి సాఫీగా వెళ్లేందుకు ప్రారంభించబడిన స్టాచ్ వాటర్ డ్రైన్ పైప్లైన్ నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని . సంతోషి మాత దేవాలయం నుండి నాగదేవత దేవాలయం వరకు, దీన్ దయాల్ నగర్ మెయిన్ రోడ్డు మీదగా 1000 మిల్లీమీటర్ల డైమీటర్ ఆర్ సి సి పైప్లైన్ నిర్మాణం రూ. 85 లక్షల వ్యయంతో చేపట్టబడింది. ఈ పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, లెవెల్ లో తేడాలు లేకుండా నిర్వహించాలన్న స్థానికుల విజ్ఞప్తిని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. పనుల ప్రగతిని సమీక్షించిన ఎమ్మెల్యే జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ శాఖ అధికారులతో చర్చించి, పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్, డిప్యూటీ ఇంజనీర్ శ్రీమతి లౌక్య, అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ పాల్గొన్నారు. కార్పొరేటర్ శ్రీమతి సునీత శేఖర్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, తులసి సురేష్, హేమంత్ పటేల్, సంపత్ యాదవ్, ఫరీద్, పేపర్ శీను, బాలకృష్ణ, అరుణ్ కుమార్, భరత్ మరియు స్థానిక కాలనీవాసులు శ్రావన్, మహిళలు, యువకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీసీలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి,

- 18న రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలి,,
- భీమారంలో బీసీ నాయకుల సమావేశం,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16:**



తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల విషయంలో జరుగుతున్న, పరిణామాలపై భీమారం మండలం కేంద్రంలో గురువారం రోజున బీసీ నాయకులు సమావేశమై చేపట్టబోయే కార్యచరణ పై చర్చించిన అనంతరం 18న తలపెట్టిన తెలంగాణ బంద్ వాల్ పోస్టర్లను విడుదల చేశారు, భీమారం మండల బీసీ నాయకులు మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలియజేశారు, కార్యక్రమంలో భీమారం మండల బీసీ నాయకులు పాల్గొన్నారు

## రేపటి ఆరోగ్యకరమైన దేశానికి నేటి సురక్షితమైన ఆహారం కీలకం

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భం'గా భువనగిరి జీనియస్ హై స్కూల్ విద్యార్థులు గురువారం ఆహార భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్థానిక రైతు బజార్ ప్రాంగణంలో నాటిక రూపంలో ఆహార భద్రత ప్రాముఖ్యతను ప్రదర్శించగా, భువనగిరి రైల్వే స్టేషన్ వద్ద ఆరోగ్యకరమైన ఆహారం, పోషకాహారాల ప్రాధాన్యం మరియు ఆహార భద్రతపై ప్లే కార్డులు ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు అందరూ ఆరోగ్యకరంగా ఉండాలంటే సురక్షితమైన ఆహారం అందుబాటులో ఉంచుకున్నప్పుడే ఆరోగ్యకరమైన దేశాన్ని నిర్మించుకోవడం సులభం అవుతుందని పాఠశాల ప్రిన్సిపల్ బి స్వర్ణలత అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యు భవాని, సిహెచ్ సింధు, జె ఉమాదేవి, పి ఈ టి కొండ్రెడ్డి శ్రీకాంత్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓల్డ్ మల్కాజ్గిరి కుమ్మరి బస్తి లో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 16**



మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ ఓల్డ్ మల్కాజ్గిరి కుమ్మరి బస్తి లో పర్యటించారు. ఈ సందర్భంగా పలుచోట్ల స్ట్రీట్ లైట్లు వెలగట్లేదని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంబంధిత సిబ్బందిని పిలిపించి బాగు చేయించడం జరిగినది. అదేవిధంగా ఎర్తింగ్ కు గురై షాక్ వస్తున్నటువంటి ఇనుప పోల్స్ ను మార్చాలని ఎలక్ట్రిసిటీ ఏ.డి.ఈ చంద్రశేఖర్ కి చరవాణి ద్వారా సూచించడం జరిగినది. అక్కడే ఉన్నటువంటి నూతన శివాజీ పార్కులో మెయింటెనెన్స్ కి సంబంధించి కాలనీవాసులకు అందాల్సిన డబ్బులను వెంటనే విడుదల చేయాలని హార్టికల్చర్ అధికారులను డిమాండ్ చేయడం జరిగినది. పార్కు మెయింటెనెన్స్ కి సంబంధించి దాదాపు 7వేల రూపాయలు నెలవారిన ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ వారు మారుతి నగర్ కాలనీ వాసులకు చెల్లించాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో స్ట్రీట్ లైట్స్ ఇబ్బంది నరసింహ, విజయ్ కుమార్ మరియు కాలనీవాసులు జై కృష్ణ,అశోక్,శంకర్,అంజి, ఆనంద్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ చేపట్టిన 'బంద్ పర్ జస్టిస్' రాష్ట్ర బందుకు అందరూ సహకరించాలి

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 16**



మల్కాజిగిరి బీసీ రిజర్వేషన్ సాధనకు వివిధ బీసీ సంఘాలతో ఏర్పడిన బిసి ఐక్య కార్యాచరణ కమిటీ (బిసి జేఏసీ )'బంద్ పర్ జస్టిస్ 'పేరుతో ఈ నెల 18 రాష్ట్ర బందుకు అన్ని వర్గాల వారు సహకరించి విజయంతం చేయాలని మల్కాజిగిరి అఖిలపక్షం ఆధ్వర్యంలో వినాయక్ నగర్ లోని సంతోష్ మాత టెంపుల్ వద్ద సన్నాహక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీకే మహేష్ సునీత రామ్ యాదవ్ మేకల రామ్ యాదవ్ టిడిపి నాయకులు బత్తిని నరసింహ గౌడ్ ఒగ్గు చంద్రశేఖర రావు కరణం గోపి సిపిఐ నాయకులు కాసర్ల నాగరాజు జనసేన నాయకులు జీనుకుంట్ల రమేష్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు జోగు శ్రీనివాస్ పేపర్ శ్రీను బిక్షపతి పటేల్ బీసీ నాయకులు పిట్టల భాస్కర్ కే సంపత్ రాజు గౌడ్ రామాచారి కే అశోక్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 18న జరుగు తెలంగాణ రాష్ట్ర బంద్ కు

- సీపీఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ(అశోకన్న) సంపూర్ణ మద్దతు.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 16**


సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ
తెలంగాణ రాష్ట్ర కమిటీ
రాష్ట్ర కార్యదర్శి : అశోక్ ప్రెస్ నోట్ తే.16-10-2025

బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 18న జరుగు తెలంగాణ రాష్ట్ర బంద్ కు సీపీఐ (యం ఎల్)న్యూ డెమోక్రసీ(అశోకన్న) సంపూర్ణ మద్దతు.

బీసీ లకు 42శాతం రిజర్వేషన్ బిల్లును రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదించకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా Go నెంబర్ 9 ఆర్డినెన్స్ పై తెలంగాణ హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రం లోని బీసీ సంఘా -లు ఐక్యంగా ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చాయి.ఈ బంద్ కు సిపిఐ (ఎం యల్) న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియ జేస్తుంది. తెలంగాణ రాష్ట్ర శాసన సభలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా బీసి లకు 42శాతం స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించాలని ఆమోదం తెలిపాయి. బీసీ లకు 42శాతం రిజర్వేషన్ రాజ్యాంగంలోని 9వ, షెడ్యూల్ లో ఈ రిజర్వేషన్ చేర్చడం ద్వారా దీన్ని సాకారం చేయాలనే డిమాండ్ తో తెలంగాణ రాష్ట్ర బంద్ ను అక్టోబర్ 18న బీసీ సంఘాల జేఏసీ పిలుపునిచ్చాయి. ఈ న్యాయమైన డిమాండ్ తో 18న జరుగు తెలంగాణ రాష్ట్ర బంద్ లో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని సీపిఐ (ఎం యల్)న్యూ డెమోక్రసీ పిలుపునిస్తుంది.

అశోక్
రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కమిటీ
సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ

మహబూబాబాద్ జిల్లాలో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ బిల్లును రాష్ట్రపతి,గవర్నర్ ఆమోదించకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా %+శీ% నెంబర్ 9 ఆర్డినెన్స్ పై తెలంగాణ హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర%శీ% లోని బీసీ సంఘాలు ఐక్యంగా ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చాయి. ఈ బంద్ కు సిపిఐ (ఎం యల్)న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియ జేస్తుంది. తెలంగాణ రాష్ట్ర శాసన సభలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా బీసి లకు 42శాతం స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించాలని ఆమోదం తెలిపాయి. బీసీ లకు 42శాతం రిజర్వేషన్ రాజ్యాంగంలోని 9వ, షెడ్యూల్ లో ఈ రిజర్వేషన్ చేర్చడం ద్వారా దీన్ని సాకారం చేయాలనే డిమాండ్ తో తెలంగాణ రాష్ట్ర బంద్ ను అక్టోబర్ 18న బీసీ సంఘాల జేఏసీ పిలుపునిచ్చాయి. ఈ న్యాయమైన డిమాండ్ తో 18న జరుగు తెలంగాణ రాష్ట్ర బంద్ లో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని సీపీఐ (ఎం యల్)న్యూ డెమోక్రసీ

## వానాకాలం 25- 26, సీజన్ ధాన్యం కొనుగోళ్లకు సిద్ధంగా ఉండాలి

- జిల్లాలో సహకార శాఖ, 168, ఐకెపి 59, గిరిజన కార్పొరేషన్, 13, మెప్మా 2, మొత్తం 242 కేంద్రాల ఏర్పాటు
- ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు,
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్16**

మహబూబాబాద్ జిల్లా లో కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, డీఆర్డిఓ పిడి మధుసూదనరాజు, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిఏఓ విజయనిర్మల, ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయ, సహకార, ఐకెపి, పౌరసరఫరాలు, తహసీల్దారులు, ఏపీవోలు, లతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం అన్ని మౌలిక వసతులు త్రాగునీరు, విశ్రాంతి ప్రదేశాలు, ప్యాడి క్లీనర్స్, వేయింగ్ మిషన్స్, మాయిశ్చర్ మిషన్లు, గన్ని సంచులు, టార్పాలిన్లు, తదితర






సదుపాయాలను కల్పించాలని, జిల్లాలో జరిగే హార్వెస్టింగ్, వివరాలను ముందస్తుగా సమాచారం తెలుసుకొని కొనుగోలు కేంద్రాలకు వచ్చే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, వాతావరణ మార్పులు, చేర్పుల విషయాలు ప్రతి విషయాలను రైతులకు తెలియజేయాలని, ఎఫెక్యు నామ్స్ ప్రకారం 17 శాతం మెచ్యూర్ వచ్చిన తర్వాతనే కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనువైన ప్రదేశంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి రైతుల నుండి ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించే విధంగా సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా చేయు విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలలో ఎలక్ట్రానిక్ పరికరాల ను, లీగల్ మెట్రోలజీ మార్కెటింగ్ అధికారులు తనిఖీ చేసి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా మిషన్ల నిర్వహణ చేయాలన్నారు. అన్ని విభాగాల సిబ్బందికి ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో శిక్షణ తరగతులను నిర్వహించి ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వహించాలని ఎలాంటి నిర్లక్ష్యం ఆరోపణలు వచ్చిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులు సంబంధిత విభాగాల క్షేత్రస్థాయి సిబ్బంది అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సూచనలు ఆదేశాలు, నిబంధనల ప్రకారం అందుకు అనుగుణంగా పక్కా ప్రణాళికతో ఒక ముఖ్యమైన విధులుగా బాధ్యతాయుతంగా ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఏర్పాటు చేసి నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## జీకే పోటీలలో గీతాంజలి స్కూల్లో విద్యార్థి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 16**



మహబూబాబాద్ పట్టణంలోని గీతాంజలి హై స్కూల్ లో భారత్ వికాస్ పరిషత్ మానుకోట వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జీకే పోటీలలో గీతాంజలి స్కూల్లో పదవ తరగతి చదువుతున్న జి మంజునాథ్ ఎండి సైఫ్- ఉల్ - అర్మాన్ సీనియర్ కేటగిరీలో విజయం సాధించారు మరియు జూనియర్ కేటగిరీలో బి లాస్య సింగ్ జి వేద వర్షిత విజయం సాధించారు కార్యక్రమంలో గీతాంజలి స్కూల్స్ డైరెక్టర్ శ్రీ కోనకంచి రామకృష్ణ మాట్లాడుతూ విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి వరకు మీ విజయాలు సాధించాలని పిల్లల్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం కార్యక్రమంలో మమత ప్రిన్సిపాల్ ప్రియాంక సర్కార్ ఉపాధ్యాయ బృందం పాల్గొని విజయవంతం చేశారు

## ప్రభుత్వ స్కూల్లో ప్రైవేటు టీచర్లకు జీతాలు కరువు

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16**





రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి సంబంధించిన ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రైవేటుగా విద్యను బోధించే టీచర్లకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన రైస్ మిల్ యజమాని చేపూరి రాజేశం ఈ విషయాన్ని తెలుసుకొని తన వంతు సహాయంగా 5000 రూపాయలను స్కూలుకు ఇవ్వడం జరిగినది .

## భారతదేశంలో సిఐటియు కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుంది

- మున్సిపల్,మధ్యాహ్న భోజన,భవన నిర్మాణ కార్మికులకు,క్యాబ్ డ్రైవర్లకు ప్రభుత్వం కనీస వసతులు కల్పించి కనీస వేతనం ఇవ్వాలి
- ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానాన్ని అమలు చేయాలి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.16) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మండల సీఐటీయు నాలుగో మహాసభ అన్నోజి గూడ లోని యాదాద్రి పార్క్ లో జరిగింది.సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్ అశోక్,సీనియర్ నాయకులు రవి హాజరై మాట్లాడుతూ భారతదేశంలో సిఐటియు కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని,అదేవిధంగా మన మండలంలో మున్సిపల్ మధ్యాహ్న భోజనం,భవన నిర్మాణం,క్యాబ్ డ్రైవర్లు వీరందరికీ ప్రభుత్వం కనీస వసతులు కల్పించి కనీస వేతనం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్మికులకు జిహెచ్ఎంసిలో



18,500 జీతం ఇస్తుంటే అదే కార్మికులకు ఘట్కేసర్ లాంటి ప్రాంతంలో ఆ జీతాన్ని ఎందుకు అమలు చేయట్లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మధ్యాహ్న భోజన కార్మికులకు నెల నెల బిల్లులు ఎందుకు ఇవ్వట్లేదు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అసంఘటిత రంగ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించారు .కానీ దీని వెనకాల కొరివి పెట్టి అమలు కాకుండా చేస్తున్నారు అని అన్నారు.చింతల యాదయ్య మాట్లాడుతూ తనను ఎన్నుకున్న కార్మికులకు విప్లవ అభివందనాలు తెలియజేశారు భవిష్యత్తులో ఈ కమిటీ నిరంతరం ప్రజల కోసం పనిచేసే విధంగా చూస్తానని అన్నారు .ఈ కమిటీ 20 మంది తోటి ఏర్పడింది. ఇందులో మున్సిపల్ కార్మికులు,మధ్యాహ్న భోజన కార్మికులు,క్యాబ్ డ్రైవర్లు,భవన నిర్మాణ కార్మికులు,డిసిఎం డ్రైవర్లు తదితరులు పాల్గొని ఈ యొక్క సభను విజయవంతం చేసిన కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.గత కార్యక్రమాల సమీక్ష విశేషాలు కామ్రేడ్ సబిత మాట్లాడుతూ సిఐటియు జెండా నీడ కింద ఉండాలని కార్మికులు ఎదురుచూస్తున్నారని అన్నారు. బడుగు బలహీనల వర్గాల కోసం నిరంతరం



సిఐటియు జెండా పని చేస్తుందని అన్నారు.టౌన్షిప్ బ్రిడ్జి నుండి యాదాద్రి పార్క్ వరకు పెద్ద ర్యాలీ నిర్వహించడం జరిగింది.ముందుగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం మరణించిన కామ్రేడ్స్ కు నివాళులర్పించి ఒక నిమిషం మౌనం పాటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు గాంధారి అశోక్,కార్యదర్శి చంద్రమౌళి,కోశాధికారి వినోద్ రెడ్డి,ప్రవీణ్,సదానంద్,ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, ఎల్లమ్మ, సుజాత, ముత్తమ్మ, మధ్యాహ్న భోజన కార్మికులు కవిత, ప్రేమలత, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం

- భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ లో కేటీఆర్ పై ఫిర్యాదు

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**





బిఆర్ఎస్ నాయకులు తమ సోషల్ మీడియా వేదికల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఫోటోలను మార్ఫింగ్ చేసి వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న దానిని ఖండిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేసి భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ లో కేటీఆర్ పై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక పెయిడ్ ఆర్టిస్ట్ లతో ఇలాంటి వికృత చేష్టలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇలాంటి వారిపై కేసులు నమోదు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వినయ్ అసద్ కార్తీక్ మనోజ్ జలీల్ టూక్బీర్ రిజవన్ రాజు మధు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## 19న వింజమూరులో శ్రీ "సుబ్రహ్మణ్య అకాడమీ" చే మెగా టాలెంట్ టెస్ట్




వింజమూరులోని రాజీవ్ నగర్ నందు విశిష్ట ఫలితాలకు కేరాఫ్ గా నిలిచిన శ్రీ సుబ్రహ్మణ్య నవోదయ అండ్ సైనిక్ అకాడమీ విద్యాసంస్థ ఆధ్వర్యంలో ప్రస్తుతం నాల్గవ తరగతి చదువుతున్న అన్ని మండలాల గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు అక్టోబర్ 19 న జిల్లా స్థాయి మెగా టాలెంట్ టెస్ట్ నిర్వహణకు సన్నాహాలు చేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ బి సురేంద్ర రాజు ఆయన ఛాంబర్లో మాట్లాడారు.దీపావళి శుభాకాంక్షలతో ఈ ప్రతిభా పరీక్షను నిర్వహిస్తున్నామని సురేంద్ర రాజు వెల్లడించారు.ఈ పరీక్షలో విద్యార్థుల ప్రతిభను గుర్తించడంతో పాటు నవోదయ,సైనిక్ స్కూళ్లలో సీటు సాధించాలనే వారి కలలను నిజం చేసే లక్ష్యంతో ర్యాంకులు సాధించిన వారికి తమ కోచింగ్ సెంటర్ నందు సువర్ణావకాశం కల్పించనున్నామని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి ర్యాంక్ విద్యార్థికి ఉచిత కోచింగ్,రెండవ ర్యాంక్ విద్యార్థికి 75 శాతం ఫీజు రాయితీ,3వ ర్యాంక్ విద్యార్థికి 50 శాతం రాయితీ,4వ ర్యాంక్ విద్యార్థికి 25 శాతం రాయితీ,5వ ర్యాంక్ విద్యార్థికి 20 శాతం రాయితీ కల్పించడం జరుగుతుందని స్పష్టం పేర్కొన్నారు. అదే విధంగా 6 నుండి 10 ర్యాంకుల వారికి 15 శాతం రాయితీ ఫీజు రాయితీ సౌకర్యం ఉంటుందన్నారు. అలాగే సదరు ప్రతిభా పరీక్షలో క్వాలిఫై అయిన ప్రతి విద్యార్థికి కోచింగ్ ఫీజులో 10 శాతం రాయితీతో విద్యను అందించనున్నామని తెలిపారు. దరఖాస్తు మరియు పరీక్ష ఫీజు పూర్తిగా ఉచితమన్నారు.టాలెంట్ టెస్ట్ కు హాజరయ్యే విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్,పెన్ ఉచితంగా అందజేయనున్నామని తెలిపారు. ప్రతిభా పరీక్షకు రిజిస్ట్రేషన్ చివరి తేదీ అక్టోబర్ 15వ తేదీ లోపు ముగియడం జరిగిందన్నారు.ఈ సదవకాశమును జిల్లాలోని ప్రస్తుత నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని సంస్థ డైరెక్టర్ బి సురేంద్ర రాజు కోరారు.

## జామాయిల్ ఫ్యాక్టరీలో వరుస అగ్ని ప్రమాదాలు..



మర్రిపాడు మండలం నందవరం వద్ద నెల్లూరు ముంబై జాతీయ రహదారి పక్కనే ఉన్న ఓ జామాయిల్ ఫ్యాక్టరీలో గురువారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న మర్రిపాడు అగ్నిమాపక సిబ్బంది.అగ్ని మాపక అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంటలను అదుపు చేశారు, దీంతో ఇదే జామ్ ఆయిల్ పొట్టు ఫ్యాక్టరీలో రెండు నెలల క్రితం ఓ అగ్నిప్రమాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే, వరుసగా అగ్ని ప్రమాదానికి గురి అవుతున్న జామ్ ఆయిల్ ఫ్యాక్టరీ, గల కారణాలు తెలియాల్సి ఉంది,

## అడివి అమ్మ అన్నలు లేరని కన్నీరు పెట్టకు

- ఇంద్రావతి కుట్రదారులు ఎవరు

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16**

గత సంవత్సరం మాడ్ ప్రాంతంలో జరిగిన ఓ ఎన్ కౌంటర్ సందర్భంగా పరిశీలన కోసం కొద్దిమంది మీడియా మిత్రులు వెళ్ళారూ రాత్రి సమయంలో ఓ గ్రామంలో సేదతీరుతున్న మీడియా మిత్రుల ను తమ అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించిన దంతెవాడ ఎస్పీ మీడియా మిత్రులను తీసుకెళ్లిన ఆదివాసీ యువకుడికి కాల్ చేసి (డబ్బా ఫోన్ ఆ యువకుడిది) మీరు తీసుకొచ్చిన వాళ్ళు వెంటనే ఆ గ్రామాన్ని ఖాళీ చేసి వెళ్ళాలి లేదంటే జరగబోయే పరిణామాలకు మేం బాధ్యులం కాదు గతంలో అదే గ్రామంలో ఏరియల్ బాంబింగ్ జరిగిన విషయం నీకు తెలిసే వుంటది అని హెచ్చరిక చేశాడు పైగా నిన్ను వదిలిపెట్టం అని భయపెట్టాడు కూడా ఎస్పీ హెచ్చరించినట్లు ఇవాళ ఆ యువకుడు జైల్ నిర్బంధాల మధ్య ఉన్నాడు దండకారణ్యం చుట్టూ నాలుగు అంచలా భద్రతా వలయం ఉంటుంది ప్రతి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఒక భద్రతా దళాల క్యాంప్ ప్రతి క్యాంపులో వేలమంది సైన్యం అదును కోసం కాచుకొని ఉంటారు డ్రోన్ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ ఉంటుంది వీటిని దాటుకొని వెళ్ళడం అంతా సులభం కాదనీ అర్థమైంది



అరకిలోమీటర్ దూరం వెళ్ళాలంటే కూడా ఐదు పది కిలోమీటర్ల దూరం నుండి చుట్టూ తిరిగి వెళితే తప్పా భద్రతా దళాల కంటపడకుండా తప్పించుకోలేం అది అక్కడి పరిస్థితి అటువంటి పరిస్థితిలో మావోయిస్టులు మన గలగడం శక్తికి మించిన వ్యవహారం అయితే గత కొంతకాలం ఆశ్చర్యం కలిగించే అంతుచిక్కని వ్యవహారం నడుస్తుంది ఇవాళ బహిరంగంగా లొంగిపోతున్న తక్కల పల్లి వాసుదేవరావు అలియాస్ రూపేస్ తన అనుచరులతో కలిసి మాడ్ డివిజన్ లోని ఇంద్రావతి ఏరియా పరిధిలోని ఉట్లా ప్రాంతంలో నిన్న లొంగిపోయారనీ సమాచారం రూపేస్ గతం కొన్ని నెలలుగా అదే మాడ్ ప్రాంతంలో ఉన్నాడని అనేక ఆధారాలు వున్నాయి అదే ప్రాంతం నుండి బస్తర్ టాకీస్ అనే ఓ యూట్యూబ్ ఛానల్ కు కూడా ఇంటర్వ్యూలు ఇచ్చాడు అక్కడి నుండే ప్రకటనలు ఇచ్చాడు ఆశ్చర్యం ఏంటంటే ఉట్లా ప్రాంతానికి కూతవేటు దూరంలోనే అనారోగ్యంతో నిరాయుధురాలిగా సెల్టర్ తీసుకుంటున్న రేణునా అలియాస్ మిడ్కో భద్రతా దళాలకు చిక్కి హత్యకు గురవుతుంది అదే ప్రాంతంలో వున్న సుధీర్ అలియాస్ మురలీనీ కూడా పట్టుకొని కాల్చి చంపుతారు అదే మాడ్ ప్రాంతంలో కొద్ది కిలోమీటర్లు దూరంలో ఉన్న ఆ పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి బసవరాజు అలియాస్ నంబాల కేశవ రావు మరో 27 మంది అతి దారుణంగా హత్యకు గురవుతారు కానీ భద్రతా దళాల సర్వైలెన్స్ లో వున్న రూపేస్ ను అతని అనుచరులను మాత్రం కనీసం పోలీసులు చుట్టుముట్టిన దాఖలాలు కూడా లేవు ఇక్కడే అనేక అనుమానాలు కలుగుతున్నాయి మల్లోజుల వేణు తక్కెలపల్లి వాసుదేవ రావు తప్ప వాళ్ళ పంథాను ధిక్కరించిన వాళ్ళు హత్యకు గురికావడమో లేదా తృటిలో తప్పించుకోవడమో జరిగింది ఒక రకంగా ఆ ముఠా తప్ప ఉత్తర బస్తర్ నాయకత్వం మొత్తం తుడుచుకు పెట్టుకుపోయింది ఈ టీమ్ కు మాత్రం ఏం కాలేదు ఎందుకు ఇంతకు ఇంద్రావతి కుట్రదారులు ఎవరు ఈ సామూహిక లొంగుబాటుకు కుట్రదారులెవరు.

# జిల్లా ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

## వైద్య సేవల గురించి రోగులను వివరాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే








జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (అక్టోబర్ 16)

తాండూరు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అనంతరం ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు.హాస్పిటల్ లోని వార్డుల్లో తిరుగుతూ రోగులతో మాట్లాడి వైద్యసేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఉద్యోగులను, డాక్టర్లను సిబ్బంధిని అడిగి తెలుసుకున్నారు.
రోగులకు మెరుగైన సేవలు అందజేయాలని డాక్టర్లకు ఎమ్మెల్యే సూచించారు.
ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ విజయ్ కుమార్,డాక్టర్లు మూర్తి,ఆనంద్ కుమార్ ప్రజాప్రతినిధులు డీసీసీబీ వైస్ చైర్మన్ రవిగౌడ్, ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు హబీబ్ లాలా, డీపీసీసీ మాజీ సభ్యులు పట్లోళ్ల నర్సిములు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్,యువజన సెక్రటరీ కచ్చి ఒవైస్ యువనాయకులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజారిటీ తో గెలిపించండి

## జూబ్లీహిల్స్ శ్రీనగర్ డివిజన్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించిన పెద్దేముల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు





జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (అక్టోబర్ 16)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు పెద్దేముల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు జూబ్లీహిల్స్ లోని శ్రీనగర్ డివిజన్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఇంటింటికీ తిరుగుతూ గతంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్దిని వివరిస్తు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు ప్రజలు బాకీ ఉన్న పథకాలను బాకీ కార్డ్ ల ద్వారా వివరిస్తూ మల్లొక్క కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.ఈ ప్రచార కార్యక్రమంలో గాజీపూర్ మాజీ సర్పంచ్ వీరప్ప,మంబాపూర్ మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్,యువనాయకులు రామలింగా రెడ్డి,రవి నాయక్ తధితరులు పాల్గొన్నారు.

# 18న బీసీ జేఏసీ ప్రకటించిన తెలంగాణ బంద్ కి ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు

## ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ



జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (అక్టోబర్ 16)

గురువారం నాడు తాండూర్ లో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది.తాండూర్ మండల ఉప అధ్యక్షుడు పరుశు రాం మాదిగ,అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ పాల్గొని వారు మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై బీసీ జేఏసీ ఈనెల 18న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర బంద్ కి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణమాదిగ మద్దతు ప్రకటించిన సందర్భంగా మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నామన్నారు.బీసీల న్యాయమైన డిమాండ్ నీ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వంలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.
తెలంగాణ లో అత్యధిక జనాభా బీసీ లదే వారి న్యాయమైన హక్కు ఈ రిజర్వేషన్లు దాన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం సరి కాదన్నారు.
ఈ నేల 18న నిర్వహించనున్న బంద్ కి వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో బీసీలతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకత్వం కూడా బంద్ లో పాల్గొని బంద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ,జిల్లా ఉప అధ్యక్షుడు బి,కృష్ణ మాదిగ ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ, ఎమ్మార్పీఎస్ తాండూర్ పట్టణ ఉప అధ్యక్షుడు రవి కుమార్ మాదిగ,యాలాల్ మండల అధ్యక్షుడు సూర్య ప్రకాష్ మాదిగ,పెద్దేముల్ మండల అధ్యక్షుడు ఉమాశంకర్ మాదిగ,వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు చెందు,ఎమ్మార్పీఎస్ నాయకులు శివ కుమార్,ఎమ్మార్పీఎస్ బషీరాబాద్ నాయకులు నర్సింలు మాదిగ,తాండూర్ మండల ఎంఎస్ఎఫ్ నాయకులు శేఖర్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# మెగా పశు వైద్య శిబిరం ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే



జనసముద్రం న్యూస్ : అక్టోబర్-16
( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

పాడి రైతులు, పశువుల కాపర్లు పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యేచింతకుంట విజయ రమణారావు అన్నారు.
గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామ మండల పశు సంక్షేమ విశేషాల గురించి అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రభుత్వం తరపున పశు సంక్షేమం, పాడి రైతులకు అమలు చేస్తున్న కృత్రిమ గర్భధారణ సేవలు, గొర్రెల కాపరులకు అందుతున్న టీకాలు, నట్టల నివారణ చర్యల గురించి వివరించారు. మెగా క్యాంప్ నందు పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేయడం, చూడి పరీక్షలు గర్భాశయ సమస్యలు, వాటి నివారణ, పశువుల ఆరోగ్య సమస్యలు, నివారణ, నట్టల నివారణ చేపట్టడం జరుగుతుందని అవసరమైన పశువుల కాపరులు, పాడి రైతులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.
నేడు నిట్టూరు గ్రామంలో 29 దూడలకు నట్టల మందు, 38 పాడి పశువులకు చూడి పరీక్షలు గర్భాశయ సమస్యలు, అన్ని పశువులకు గాలి కుంటు టీకాలు వేయడం జరిగిందని అన్నారు .
ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్, అసిస్టెంట్ సంచాలకులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వేణుగోపాల రావు, తెలంగాణ పశువు గణన అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ సత్య ప్రసాద్ రెడ్డి, వెటర్నరీ సర్జన్ లు డాక్టర్ అఖిల్ రాజు ,డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ సురేష్ ,డాక్టర్ రవి, వెటర్నరీ అసిస్టెంట్లు, పెద్దపల్లి మండల గోపాల మిత్రులు చంద్రయ్య, శ్రీనివాస్ రవీందర్ ,మనోహర్ ,లక్ష్మణ్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్,సైబర్ క్రైమ్స్ పై ఓల్డ్ హై స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



జగిత్యాల అక్టోబర్ 16 జనసముద్రం జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు స్థానిక ఓల్డ్ హై స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్,సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులు 18 సంవత్సరాలు దాటిన తరువాత డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని అదేవిధంగా హెల్మెట్ ధరించాలని కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కల్పించారు. అదేవిధంగా టౌన్ ఎస్ఐ రవి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్ నుండి వచ్చిన లింకులు ఓపెన్ చేయవద్దని విద్యార్థులు ఫోటోలు స్టేటస్ లో గానిఇన్స్టాగ్రామ్ లో గాని పోస్ట్ చేయకూడదని,పోస్ట్ చేసిన పక్షంలో ఏఐ ద్వారా మార్ఫింగ్ చేసి బ్లాక్మెయిల్ చేసే అవకాశం ఉన్నందున ఫోటోలు పోస్ట్ చేయొద్దని అన్నారు.
ఈకార్యక్రమంలోపాఠశాలఇంచార్జ్ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్,పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్ష పీఠానికి నామినేషన్ సమర్పించిన

## - టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్.



జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (అక్టోబర్ 16)

ఏఐసీసీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా,తాండూర్ నియోజకవర్గానికి విచ్చేసిన ఏఐసీసీ పరిశీలకులు సూరజ్ సింగ్ ఠాకూర్,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో కలిసి వికారాబాద్ డిసిసి అధ్యక్ష పదవికై దరఖాస్తు ఇచ్చిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారసింగ్ నాయక్
ఈ కార్యక్రమంలో పీసీసీ అబ్జర్వర్లు బెల్లయ్య నాయక్, వేణు గౌడ్,రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యుడు రమేష్ మహరాజ్, సీనియర్ నాయకులు ఉత్తమ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ లో సంఘటన్ శ్రీజన్ అభియాన్




జనసముద్రం న్యూస్ హుజురాబాద్ అక్టోబర్ 16

సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా దేశంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఒరవడిని తీసుకొచ్చిందని కర్ణాటక రాష్ట్ర హంగల్ శాసన సభ్యుడు మానే శ్రీనివాస్ అన్నారు.గురువారం రోజున హుజూరాబాద్ పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ,టీపీసీసీ ఉపాధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ,టీపీసీసి పరిశీలకులు మ్యాడం బాలకృష్ణ మీడియా సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గతాని కంటే బిన్నంగా ఈ సారి జిల్లా అధ్యక్షుల ఎంపికను వార్డు,గ్రామం,మండల,నియోజక వర్గ స్థాయి నాయకుల అభిప్రాయాలు తీసుకొని జిల్లా అధ్యక్షున్నీ ఎన్నుకోవడం జరుగుతుందని,దేశంలోనీ ఐదు రాష్ట్రాల్లో పూర్తి చేసుకొని దక్షిణ భారతదేశంలోనీ తెలంగాణకు ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చామని,జిల్లాల వారిగా పరిశీలకులు నాయకుల అభిప్రాయాలుతీసుకుంటున్నమని,ప్రజల మధ్య ఉండి ప్రజలతో మమేకమయ్యే నాయకులకు అవకాశం
దక్కుతుందని,రాబోయే రోజుల్లో జిల్లా అధ్యక్షులకే కాదు మండల నాయకులను కూడా ఇదే విధంగా ఎన్నుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వినాయక వైన్ షాప్‌లో దొంగల బీభత్సం నగదు, మద్యం మాయం







జనసముద్రం న్యూస్ 16 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ముల్కనూర్ రోడ్డు పక్కనే ఉన్న వినాయక వైన్స్ లో బుధవారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు.వైన్ షాప్ పైకప్పు రేకులను కట్ చేసుకుని షాప్‌లోకి దొంగలు ప్రవేశించి నగదు, మద్యం సీసాలు, అలాగే సీసీ కెమెరా ఫుటేజ్ బాక్సులు కూడా దోచుకెళ్లినట్లు నిర్వాహకులు తెలిపారు.సమాచారం అందుకున్న ఎల్కతుర్తి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.



# కర్నూలు లో జరిగిన ప్రధాని నరేంద్ర మోడీ మీటింగ్ కి తరలి వెళ్ళిన మాచర్ల కూటమి నాయకులు

జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 16

కర్నూలు లో జరిగేటటువంటి ప్రధాని నరేంద్ర మోదీ సభకు పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన పలువురు ఎన్డీయే (టీడీపీ, బీజేపీ,జనసేన) కూటమి నాయకులు గురువారం స్పెషల్ బస్ లో తరలి వెళ్లారు.

# చర్చ్ పాస్టర్ కి జూలకంటి వారి కళ్యాణ శుభలేఖ అందజేసిన మాచర్ల వాసు



జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 16

ఈనెల 24వ తేదీన జరిగే మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కుమారుడు గౌతమ్ రెడ్డి వివాహం నకు ఎమ్మెల్యే తరుపున పల్నాడు జిల్లా టీడీపీ కార్యదర్శి మాచర్ల వాసు గురువారం మాచర్ల పట్టణంలోని ఏఈఎల్సి చర్చి పాస్టర్ రెవ:చాట్ల.ఐజయ్యరాజు కి ఆహ్వాన పత్రిక ను మాచర్ల లోని ఆయన నివాసం లో అందజేయటం జరిగింది.
ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ
రీసెప్షన్ ఈ నెల 27వ తేదీన సోమవారం నాడు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని మండల కేంద్రమైన వెల్దుర్తి లోని టిటిడి కల్యాణ మండపం నందు జరుగుతుందని ,ఈ కార్యక్రమానికి నియోజకవర్గం లోని పాస్టర్స్ అందరికి ప్రేమ పూర్వక ఆహ్వానం కలదు అని అన్నారు.

# హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు పెళ్లి శుభలేఖ అందజేసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, మాచర్ల, అక్టోబర్ 16:

ఈనెల 24వ తేదీన తన పెద్ద కుమారుడు జూలకంటి గౌతమ్ రెడ్డి వివాహ మహోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నటసింహం, హిందూపురం శాసన సభ్యులు, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసి సాదరంగా ఆహ్వానించడం జరిగింది.

# శ్రీ వారి కి నిత్యాన్నదానానికి విరాళం.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 16 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి ఇద్దరు భక్తులు గురువారం రూపాయలు 2,01,116/-విరాళంగా అందజేశారు .అందులో భాగంగా గుడివాడ చెందిన పెద్దింటి సత్యనారాయణ రెడ్డి దంపతులు1,01,116/-, దంపతులు రాజమండ్రి చెందిన పిరాట్ల వెంకట లక్ష్మీనారాయణ రూపాయలు 1,00,000/- ఆలయా కార్యాలయం లో జమ చేశారు .
దాతలకు దేవస్థానం ఏఈఓ నటరాజు రావు విరాళం బాండ్లను అందజేసి దాత కుటుంబాలకు స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.



దాతలకు విరాళం బాండ్లను అందజేస్తున్న ఆలయ అధికారి ఏ ఈ ఓ.



# బాలారం రహదారి శిదిలం ప్రయాణికులు వాహనములతోఇబ్బందులు తిప్పలు ఎంతో పట్టించుకొనే అధికారులు నాధుడు లేడు సామజిక కార్యకర్త భూసారిఅప్పారావు ఆరోపణ





జనసముద్రంన్యూస్,అక్టోబర్, తేది 16

అల్లూరి జిల్లా కొయ్యురు మండలం చోద్యం కన్నం పేట, బి. కొత్తూరు, బెజ్జంగి, ఏకలవ్య పాఠశాల నుండి బాలారం, ప్రయాణించే రహదారిగత ఇరువైసంవత్సరాలచరిత్ర ప్రభుత్వములుమారుతున్న రహదారిస్థితి పెద్ద పెద్ద గోతులు,,ఈ రహదారిలో, అక్రమంగా ముక్కలు,, ఇసుక,, రవాణా చేసే వ్యాపారులుఎక్కువ
ఈ విషయంలోరెవిన్యూ, పంచాయతీ, ఫారెస్ట్ సిబ్బంది అసలు జాడ లేదు,ఆ దురులేదు,, బెదురు లేదు అక్రమంగా వ్యాపారంచేసేవీళ్లకు ఎవరు పట్టించుకోరు.
ఎవరిదారివాళ్ళ ది,,కనీసం వాళ్ళ ఉద్యోగదర్మం పాటించంచ వలిసిన బాధ్యత ఉంది అని ప్రయాణికులు ఆరోపణలు చేస్తున్న పరిస్థితి గర్భిణీలు బాలింతలు,,ప్రమాదాలు,, జరిగినప్పుడు నర్సీపట్నం ఏరియ హాస్పిటల్, లేదా విశాఖపట్నం మెడికల్ కోసం వెళ్ళాలి అన్నప్పుడు గంట పై ప్రయాణం చేయాలి. మధ్యలో ముక్కలు వ్యాపారం చేసే వాళ్ళది ఆడిందే ఆట పాడిందే పాట రెండు సారులు లారీలు దిగాబడినప్పుడు స్కూల్ పిల్లలు,టీచర్స్ ప్రయాణికులు ఇబ్బంది పాలుఅయ్యారు.
ఈ విషయం, తహసీల్దార్, మండలఅభివృద్ధి అధికారులు పట్టించుకొని,, రహదారి శిదిలం అవ్వటానికి కారకులు, ఇసుక ట్రాక్టర్లు, ముక్కలు లారీలు వ్యాపారంచేసే వాళ్ళకు బాధ్యత వహించాలని సామజిక కార్య కర్త భూసారి అప్పారావు,, నాయుడు,, కొందరు ప్రయాణికులు ఇబ్బంది పడుతూ తెలియ జేసిన మాటలు పత్రికకు సమాచారం ఇచ్చారు. వెంటనే పరిష్కారం చెయ్యాలని కోరుకుంటున్నారు.

# మన దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం

- కలాం ఆశయాలను ఆచరణలో కొనసాగిద్దాం.
- అపిలే పల్లిలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి.



కుందుర్పి, అక్టోబరు, 16, జనసముద్రం న్యూస్

బారత రత్న ,మాజీ రాష్ట్ర పతి, గొప్ప శాస్త్రవేత్త,మిసైల్ మ్యాన్ మన దేశం గర్వించదగ్గ మహా వ్యక్తి ఆయన ఎవరంటే డాక్టర్, అబ్దుల్ కలాం అని, ఆయన సేవలు చిరస్మరణీయమని వక్తలు అన్నారు.
బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అపిలేపల్లిలో భారతరత్న , మాజీ రాష్ట్రపతి డా.అబ్దుల్ కలాం జయంతి, చేతులు శుభ్రంగా చేసుకొనుట దినోత్సవంను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.
తొలత ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు మాట్లాడుతూ .ఆయన ఆశయాలును ఆచరణలో కొనసాగించాలిని పిలుపునిచ్చారు.
అబ్దుల్ కలాం చిన్నతనం నుంచే ఎంతో కష్టపడి చదివి మన దేశానికి రాష్ట్రపతిగా దిగారని గుర్తు చేశారు.
ఆయన నిస్వార్థంగా సేవలు చేరవేశరని వివరించారు.
తద్వారా అబ్దుల్ కలాం కలలు కనండి వాటిని ఆచరణలో సాకారం చేసుకోండి అని తెలియజేశారు.
అనంతరం
చేతులు పరిశుభ్రతతో వుండేలా కడుగు కొనేలా చేసుకొనుట దినోత్సవం సందర్భంగా .విద్యార్థులకు మరుగుదొడ్డికి వెళ్ళి వచ్చిన తరువాత , అన్నం తినే ముందు , ఆటలు ఆడి వచ్చిన తరువాత చేతులు ఎలా శుభ్రం చేసుకోవాలో చూపించారు. వ్యక్తిగత శుభ్రత గురించి , పరిసరాల పరిశుభ్రత గురించి నిశితంగా తెలియజేసి అవగాహన కల్పించి జన జాగృతి చేశారు.
ఈకార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు,హనుమంతరాయుడు, ఉపాధ్యాయులు ,నాగేశ్వరి , లోకేష్ , రాజా పాల్గొన్నారు.

# శ్రీ ఏటి గంగమ్మ తల్లి ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సువాసి ప్రసాద్ బాబు




రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 16

రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే రాయచోటి పెద్దాయన కీ:శే: సుగవాసి పాలకొండ్రాయుడు నూతనంగా నిర్మించిన శ్రీ ఏటి గంగమ్మ తల్లి ఆలయం రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పర్యవేక్షణలో ప్రారంభించి 41 రోజులు నుండి పూజలు అందుకుంటున్న సందర్భంగా శ్రీ ఏటి గంగమ్మ తల్లికి 16 వ తేదీ గురువారం మధ్యాహ్నం బోనాల సమర్పించి పూజ కార్యక్రమాలు మరియు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు

# రోడ్డుపై గుంతలు పూడ్చిన టిడిపి యువ నాయకుడు.



కుందుర్పి, అక్టోబరు 16,జనసముద్రం న్యూస్:

కంబదూరు మండలంలోని ఐపార్శపల్లి గ్రామం నుంచి గొల్లపల్లి వరకు 5 కిలోమీటర్ల మేర రోడ్డుపై పడిన గుంతలను ఐపార్శపల్లి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు రఘు బుధవారం మట్టి వేసి పూడ్చారు. రోడ్డుపై కంకర తేలి ఆ మార్గం గుండా వెళ్లేందుకు ప్రయాణికులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో రోడ్డుపై పడిన గుంతలను మట్టితో పూడ్చి వేసినట్లు ఆయన మీడియాకు తెలిపారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు కళ్యాణదుర్గం నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి తనను ఆదర్శంగా తీసుకొని ప్రజలకు మంచి చేయాలని ఉద్దేశంతోనే ఈ పని చేశానన్నారు . ఎమ్మెల్యే సురేంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని తెలియజేశారు. ఇలాంటి ఎమ్మెల్యే ఉంటేనే నియోజకవర్గ మరింత అభివృద్ధిశగా వెళుతుందని అన్నారు. రాబోవు రోజుల్లో ఎమ్మెల్యే స్ఫూర్తితో ప్రజలకు మరింత మంచి చేస్తానని టిడిపీ యువ నాయకుడు రఘు తెలియజేశారు.
ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ దండా వెంకటేశులు,సింగల్ విండో డైరెక్టర్ ఆదినారాయణ,డీలర్ రవి,k ఆనంద్,ఎంసీ మల్లికార్జున,బొమ్మయ్య,వడ్డే ఆంజనేయులు,వీ బయన్న,బికే పాతన్న,కె జయన్న,కె లింగన్న,ఎంసీ ముత్యాల్,వి రవి,అంగడి పత్తన్న,జనార్ధన్,ఐపర్శ్నల్లి రఘు, బిల్లే ఆనంద్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కి వెండి అష్టలక్ష్మి బిందె, గంట బహుకరణ.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 16 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన ఐ ఎస్ జగన్నాధపురం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కి గురువారం ఉదయం దాత సుమారు 1,25,000/- విలువైన వెండి అష్టలక్ష్మి బిందె 790 గ్రాములు, వెండి గంట 195 గ్రాములు
బహూకరించారు. ఉండ్రాజువరం కి చెందిన గన్నమనేని వెంకట రాజీవ్ దంపతులు ఆలయ కార్యాలయంలో దేవస్థానం ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తికి అందించారు.
దీన్ని స్వామివారి అభిషేకానికి వినియోగించాలని దాతలు కోరారు.
అనంతరం దాతలకి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు.



ఈవో కి వెండి అష్టలక్ష్మి బిందె మరియు గంట అందిస్తున్న దాత.

# ప్రభుత్వం తక్షణమే హామీ ఇచ్చిన క్వింటాల్ కు 500 బోనస్ ను విడుదల చేయాలని బీజేపీ డిమాండ్

- రైతుల కష్టాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- బిజెపి రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుంది
- బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్

జనసముద్రం న్యూస్ 16 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం

ఎల్కతుర్తి మండల కేంద్రములో నిర్వహించిన మీడియా సమావేశములో బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ..
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సన్న వడ్లు ( ఫైన్ వెరైటీ పాడి) సాగు చేసినందుకు హామీ ఇచ్చిన క్వింటాల్‌కు 500 రూ బోనస్‌ను ఇప్పటివరకు ఇవ్వకపోవడం పట్ల భారతీయ జనతా పార్టీ తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేసింది.రుణమాఫీ కానరాకుండా పోయింది.
మహిళా అభయహస్తం ఆగం ఐపోయింది. రాజీవ్ యువ వికాసం కరువైపోయింది



సన్న వడ్లు సాగు చేసిన రైతులకు కాంగ్రెస్ హామీ ఇచ్చిన 500 రూ బోనస్ ఎక్కడ.ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బోనస్ ఇస్తామని పెద్ద ఎత్తున హామీలు ఇచ్చి,అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించడం రైతులను నిరాశకు గురి చేసిందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు.
సన్న వడ్లు సాగు చేయడం వల్ల రైతులు అధిక వ్యయాలు భరించాల్సి వస్తున్నా, ప్రభుత్వం హామీ ఇచ్చిన బోనస్ అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రైతుల పక్షాన నిలబడి, ప్రభుత్వం తక్షణమే హామీ ఇచ్చిన బోనస్ ను విడుదల చేయాలని బీజేపీ డిమాండ్ చేసింది.కనీసం ఇప్పుడు వచ్చే పంటా కైనా బోనస్ ఇచేలా చూడాలని మళ్ళీ మాటలు హామీలకే పరిమితం అవ్వకుండా చూడాలని.
హామీ అమలు చేయకుంటేరాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్లు బిజెపి హెచ్చరించింది.

# స్థానిక సంస్థల ఎన్నికలపై గందరగోళ పరిస్థితులను సృష్టించిన కాంగ్రెస్ సర్కార్.

## బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర



జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 16

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్న గ్రామ పాలనను గాడిలో పెట్టే ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమని , రెండేళ్ల కాలంగా గ్రామ పరిపాలన వ్యవస్థ సక్రమంగా లేక నేడు గ్రామాలుఅనేకసమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు.
గురువారం కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక గ్రామాల అభివృద్ధి గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. గ్రామాల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేని దుర్భర స్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.
నేడు గ్రామాల్లో జరుగుతున్న అనేక అభివృద్ధి పనులు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులు( ఈజీఎస్) తో జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పనుల ఘనత తమదేనని , గ్రామ ప్రజానీకాన్ని మోసం చేస్తూ ఇన్నేళ్లుగా గొప్పలు చెప్పుకుంటూ కాలం వెళ్ళ దీసుకొచ్చిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లతో స్థానిక సంస్థల ఎన్నికలు వెళతామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కు హైకోర్టు , సుప్రీంకోర్టు షాక్ ఇచ్చిందన్నారు. పాత రిజర్వేషన్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చని కోర్టు తీర్పు ఇవ్వడంతో ఆ ఎన్నికలు ఉంటాయో , ఉండవో నన్నే గందరగోళ, అయోమయ పరిస్థితులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చి, రాజకీయ డ్రామాలు మొదలుపెట్టిందని ఆయన విమర్శించారు. అసలే గ్రామాల్లో పరిపాలన వ్యవస్థ లేక గడ్డుకాల పరిస్థితులు ఉన్నాయని తెలిపారు.
ముఖ్యంగా గ్రామాల్లో రాజకీయ అధికారాలను చేపట్టాలనిఅనుకుంటున్న గ్రామ స్థాయి నాయకులకు అత్యంత గడ్డు పరిస్థితి ఎదురవుతోందన్నారు. .

# గిరిజన గురుకుల విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

జనసముద్రం న్యూస్ అక్టోబర్:16
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :

జిల్లాలో గిరిజన విద్యార్థుల సమగ్ర అభివృద్ధి విద్యా ప్రమాణాల పెంపు మౌలిక వసతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు గురువారం పాల్వంచలోని కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల (బాలుర) ను సందర్శించిన ఆయన పాఠశాల విద్యా కార్యక్రమాలు వసతుల పరిస్థితి విద్యార్థుల సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్‌కుమార్ నుండి విద్యార్థుల హాజరు వసతి గృహాలు భోజనశాల క్రీడా వసతులు అవసరమైన మౌలిక సదుపాయాలపై సమగ్ర వివరాలు తెలుసుకున్నారు ఆయన మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో ఖాళీగా ఉన్న భూమిని సద్వినియోగం చేసుకుని కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు విద్యార్థులు స్వయంగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించడం ద్వారా పర్యావరణ స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. కిచెన్ గార్డెన్ ద్వారా పాఠశాల భోజనశాలకు తాజా కూరగాయలు లభిస్తాయని చెప్పారు పాఠశాల పరిసర భద్రత దృష్ట్యా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు



అదేవిధంగా పాఠశాల మైదానాన్ని ఆటల కోసం అభివృద్ధి చేయాలని విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికితీసే దిశగా తగిన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు
ఈ సందర్శన సందర్భంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (DSA) తరఫున విద్యార్థులకు టేబుల్ టెన్నిస్ టేబుల్ ఆట సామాగ్రి క్రీడా పరికరాలను అందజేశారు అనంతరం కలెక్టర్ స్వయంగా టేబుల్ టెన్నిస్ ఆడి విద్యార్థులను ఉత్సాహపరిచారు
అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన గురుకుల విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు సంస్కృతిక కార్యక్రమాలు పర్యావరణ అవగాహన వంటి అంశాల్లో కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలి పాఠశాలలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కేంద్రాలుగా మారాలి అని పేర్కొన్నారు ప్రభుత్వం అందిస్తున్న గురుకుల విద్యా విధానం గ్రామీణ గిరిజన ప్రాంతాల విద్యార్థుల భవిష్యత్తును మారుస్తోందని జిల్లా యంత్రాంగం విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన ప్రతి సదుపాయం కల్పించేందుకు కట్టుబడి ఉందని ఆయన అన్నారు
ఈ కార్యక్రమంలో ఖమ్మం భద్రాద్రి రీజినల్ కోఆర్డినేటర్ అరుణ కుమారి జిల్లా క్రీడా శాఖ అధికారిపరంధామరెడ్డిఉపాధ్యాయులుఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కాఫీ రైతులకు న్యాయం జరగకపోతే న్యాయ పోరాటానికి సిద్ధం:ఆదివాసీపార్టీ,జెఏసి



జనసముద్రం న్యూస్,అక్టోబర్ తేది 16

అల్లూరి జిల్లా గూడెం మండలం, పెదవలుస కాఫీ రైతులకు న్యాయం జరగకపోతే న్యాయ పోరాటానికి సిద్ధం కావాలని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు,ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ ఛైర్మన్ మొట్టడం రాజబాబు పిలుపునిచ్చారు.జాతీయ రహదారి 516ఇ నిర్మాణంలో పెదవలస పంచాయతీ పరిధిలోని రంపుల,చాపరాతిపాలెం,పెదవలస గ్రామాలలో రైతుల కాఫీ తోటలకు నష్ట పరిహారాన్ని చెల్లించకుండానే పనులు మొదలు పెట్టడంతో కాఫీ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ గత 11 రోజుల నుండి పెదవలసలో దేవరాపల్లి జంక్షన్ వద్ద దీక్ష చేస్తున్న విషయం విదితమే.కాఫీ రైతులు చేపట్టిన దీక్ష వద్ద రాజబాబు మాట్లాడుతూ భారత్ ఆదివాసీపార్టీ,ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి తరుపున సంపూర్ణమైన మద్దతు ఇస్తున్నామని, కాఫీ రైతులు ప్రజా పోరాటామే కాకుండా న్యాయ పోరాటానికి కూడా సిద్ధం కావాలని,రైతుల కాఫీ తోటలను ప్రభుత్వం ఏపీఎఫ్ డిసీ ద్వారా సర్వే జరిపించి నష్ట పరిహారాన్ని అంచనా వేసి,ఆ అంచనాలు ప్రకారం కాకుండా దాని కంటే తక్కువ నష్ట పరిహారం ఇవ్వడానికి అధికారులు,జాతీయ రహదారి నిర్మాణపు పనుల గుత్తేదారులు పూనుకోవడం దారుణమైన చర్య అని,ఎపీఎఫ్ డీసీ చూసించిన నష్టపరిహారానికి ప్రభుత్వం ఇస్తామంటున్న నష్ట పరిహారానికి లక్షలలో తేడా ఉందని,ఉదాహరణకు ఒక రైతుకు ఏపీఎఫ్ డీసీ 19,55,026రూపాయలు ఇవ్వాలని చూసిస్తే అదే రైతుకు ప్రభుత్వ మాత్రం 2,40,724 రూపాయలు ఇస్తామని చెప్పడం ఎంత దారుణమని,
కాఫీ రైతులు ఆదివాసీలు కాబట్టే ప్రభుత్వం ఇలాంటి మోసం చేస్తుందని,ఇదే రహదారికి షెడ్యూల్ ప్రాంతంలో నష్టపరిహారానికి,నాన్ షెడ్యూల్ ప్రాంతంలో గల నష్ట పరిహారానికి కూడా చాలా వ్యత్యాసం ఉందని,ఆదివాసీలంటే ప్రభుత్వానికి ఎందుకు అంతా చులకనో అర్థం కావడం
లేదని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలను అందలం ఎక్కిస్తున్నామని ప్రచారం మాత్రం చేసుకొంటున్నాయి కానీ వాస్తవానికి ఇలాంటి దగాకోరు పనులు చేస్తూంటే ఊరుకోవడానికి వీలు లేదని,ఖచ్చితంగా న్యాయ స్థానాలను ఆశ్రయించాల్సిందేనని,జాతీయ రహదారి నిర్మాణంలో పీసా చట్టం ప్రకారం గ్రామ సభ ఆమోదం పొందలేదని,అలాగే భూబదాలయింపు నిషేధ చట్టాన్ని కూడా ఉల్లంఘించారని,ఆఖరికి ఈ రహదారి నిర్మాణం వల్ల ఆదివాసీ సమాజానికి ఒరిగేది ఏమి ఉండదని,ఆదివాసీ ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను తీసుకుని పోవడానికి అభివృద్ధి పేరుతోప్రభుత్వమేదోపిడీకి పాల్పడడం దారుణమైన చర్య అని దుయ్యబడుతూ,రహాదారి నిర్మాణంలో నష్టపోతున్న రైతులకు న్యాయ చేయకపోతే రానున్న పార్లమెంటు శీతాకాల సమావేశాలలో భారత్ ఆదివాసీపార్టీ ఎంపీ రాజ్ కుమార్ రోత్ (రాజస్థాన్) తో పార్లమెంట్ దృష్టికి తీసుకుని వెళ్తామని,రాష్ట్రపతి దృష్టికి కూడా తీసుకుని వెళ్తామని కోట్ల రూపాయల నష్టపరిహారాన్నిఅధికారులు,గుత్తేదారులు అప్పనంగా మింగేస్తామంటే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో కంకిపాటి శరభన్నపడాల్, కంకిపాటి శ్రీనివాస్, కంకిపాటి మోహన్ గాంధీ,లమ్మసింగి రమేష్, గడుతూరి వెంకటరమణ, రాటకన్నబాబు,జోరంగిదేవుడు,గడుతూరిరత్నాలమ్మ,,గడుతూరి వెంకటలక్ష్మి,పాంగి మల్లేశ్వరి, మర్రి మంగరాజులతో పాటు కాఫీ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం
## ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్, నిశాంత్ కుమార్, మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి




రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 16

రాయ చోటి లో వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టి - సూపర్ సేవింగ్స్ పై జరిగిన అవగాహన ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,రాయచోటి టిడిపి నియోజకవర్గ నాయకులు డా.మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి శివాలయం సెంటర్ నుండి నేతాజీ సర్కిల్ వరకు సాగిన ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు

ర్యాలీ అనంతరం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు జరిగిన సమావేశంలో పాల్గొని సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో లక్ష్మీప్రసాద్ కి మాట్లాడుతూ ఎలక్ట్రికల్ వస్తువులు కానీ, రైతులకు వ్యవసాయ వస్తువులు కానీ, ట్రాక్టర్లు, అన్నింటి పైన జిఎస్టి తగ్గడం వలన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలియజేశాడు

# అత్యద్భుతం! వైఎన్ఆర్ ఛారిటీస్ ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న సేవలు నిజంగా చిరస్మరణీయం మరియు ప్రశంసనీయం.



గన్నవరం,నియోజకవర్గం
-ఇంచార్జ్ సురేష్(జనసముద్రం,న్యూస్):అక్టోర్16

పేద ప్రజలకు వైఎన్ఆర్ ఛారిటీస్ సేవలు చిరస్మరణీయం విజయవాడ వైఎన్ఆర్ ఛారిటీస్ వ్యవస్థాపకులు యలమంచిలి జయప్రకాష్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు అందిస్తున్న సహాయ కార్యక్రమాలు నిరుపేదలకు ఆసరాగా నిలుస్తున్నాయి. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి జీవనోపాధి కల్పించేందుకు వైఎన్ఆర్ ఛారిటీస్ చేస్తున్న కృషి అభినందనీయం.ఈరోజు అనగా గురువారం మధ్యాహ్నం, విజయవాడ గుణదల ప్రాంతానికి చెందిన లక్ష్మీ తులసి అనే మహిళ ఒంటరిగా జీవనం సాగిస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం యలమంచిలి జయప్రకాష్ దృష్టికి వచ్చింది. ఈ సమాచారం తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించారు.

మానవతా దృక్పథంతో,ఆమె కష్టాలను తీర్చడానికి మరియు ఆమెకు గౌరవప్రదమైన జీవనోపాధి కల్పించడానికి జయప్రకాష్ తక్షణమే ఆమెకు ఒక కుట్టు మిషన్ యంత్రం ను అందించి సహాయం చేశారు. ఈ సహాయం లక్ష్మీ తులసికి ఆర్థిక స్థిరత్వాన్ని చేకూర్చడమే కాక, ఆమె ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంచుతుంది. ఈగొప్ప కార్యక్రమంలో నిడమానూరు కొనసాగించి, నిరుపేదలకు అండగా నిలవాలని పలువురు ఆకాంక్షించారు.

# జీలుగుమిల్లిలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ



జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి
జీలుగుమల్లి న్యూస్ అక్టోబర్ 16

ఏలూరు జిల్లా జీలుగుమిల్లిలో గురువారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం సందర్భంగా అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హాజరై ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ప్రధాని కూడలి నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ జాతీయ రహదారి మీదుగా కొనసాగింది.

ఈసందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, "జీఎస్టీ వ్యవస్థ దేశ ఆర్థిక అభివృద్ధికి కీలకం. ప్రజలు, వ్యాపారులు పన్ను చెల్లింపులో పారదర్శకత పాటించడం ద్వారా దేశ ఆర్థిక బలం మరింత పెరుగుతుంది" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సుంకవెల్లి సాయి, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, జనసేన సీనియర్ నాయకులు చిర్రి శ్రీనివాస్, కూటమి నాయకులు కక్కిరాల ఉపేంద్ర, పద్దం వెంకట కృష్ణ, సీమకుర్తి శ్రీనివాస్, ఆర్టీవో అధికారులు, జీఎస్టీ అధికారులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిపిఆర్ హృదయ శ్వాస కోశ పునర్జీవనం పైన శిక్షణ డాక్టర్ ఆర్ శ్రీనివాస్



( జనసముద్రం )(రాజుపాలెం)

మండలం కోట నెమలిపురి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో సి పి ఆర్ పైన శిక్షణ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఇది ఎవరైనా శ్వాస తీసుకోవడం తేడా హృదయ స్పందన ఆగిపోయి నప్పుడు చేసే అత్యవసర ప్రాణాలను కాపాడే ప్రక్రియ అని తెలియపరిచి సిపిఆర్ అనగా సి కార్డియో గుండెకు సంబంధించినది. పి పల్మనరీ ఊపిరితిత్తులకు సంబంధించినది.

ఆర్ . రిసషిటేషన్ పునరుద్ధరణ లేదా తిరిగి బ్రతికించడం అని తెలియపరిచి రైతులకు గ్రామస్తులకు యువకులకు అక్కడి వారందరిచే ప్రతిజ్ఞ చేయించి సిపిఆర్ పైన శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ప్రియదర్శిని ఏఎన్ఎంలు నాగమణి మస్తాన్ బి ఆశాలు సుజాత ఆయుష్ సిబ్బంది లక్ష్మీనారాయణ యోగా టీచర్ వెంకటరమణ గ్రామ పెద్దలు నాగేశ్వరరావు ఇజ్రాయిల్ శేషారావు సుకన్య శాంతమ్మ రామాంజనేయులు లక్ష్మీ రుతమ్మ పాల్గొన్నారు

ఈ శిక్షణ కార్యక్రమం ఈ వారం రోజులు ప్రతి గ్రామంలో ఉంటుందని డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి తెలియపరిచారు

# వాసవియన్లు భవిష్యత్తు కార్యచరణకు కృషి చేయాలి



జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, అక్టోబర్ 16

ప్రపంచంలోని అనేక దేశాలలో సేవలందిస్తున్న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలోని వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ, వాసవి క్లబ్ లక్ష్మి చెన్నకేశవ సభ్యులు రాబోయే నూతన సంవత్సరంలో చేయబోయే కార్యక్రమాల గురించి సమావేశమయ్యారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ మాజీ చైర్మన్ పోలూరి నరసింహారావు కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు పేదలు, పేద ఆర్యవైశ్యులు అభివృద్ధి కొరకు కృషి చేయాలన్నారు. నూతన సంవత్సరంలో చేయబోయే సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతి ఆర్యవైశ్యుడు వాసవి క్లబ్ లో చేరి సేవ చేసేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు భవనారి సత్యనారాయణ, కార్యదర్శి విజయలక్ష్మిలు, వాసవి క్లబ్ పూర్వ అధ్యక్షులు పోలూరి నరసింహారావు, తిరివీధి వెంకట నాగేశ్వరరావు, మేడం నాగేశ్వరరావు, ఓరుగంటి చెన్నకేశవరావు,మేడా వెంకటలక్ష్మిలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎన్ చుండూరు సత్యనారాయణ, గంగిశెట్టి రామలింగేశ్వర రావు పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# మహిళలు పైన జరుగుతున్న దాడులు, అత్యాచారాలను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం

**-మహిళలకు ఎక్కడ చూసినా అలంకరణకే తప్ప భద్రత రక్షణ లేదు.**
**-మద్యంను ప్రభుత్వం ఆదాయ ఆదాయ వనురుగా చూస్తుందే తప్ప.**
**-నేడుమహిళలు గౌరవప్రదంగా తిరిగే పరిస్థితి లేదు.**
**-మహిళా చట్టాలను అమలు పర్చడంలో బిజెపి ప్రభుత్వం విఫలం.**
**-చూసి చూడినట్టు వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వం.**
**-మహిళలకు ఎక్కడ చూసినా అలంకరణకే పరిమిత తప్ప భద్రత లేదన్నారు.**
**-గ్రామాలలో ఎక్కడ చూసినా బెల్ట్ షాపులు జోరు.**
**-మహిళా చట్టాల అమలుకు, రక్షణకై పోరాటాలు చేస్తాం.**
**-ఏపీ మహిళా సమాఖ్య అనంత జిల్లా కార్యదర్శి ,ఏ ,పద్మావతి.**




కుందుర్పి: అక్టోబర్ 16, జనసముద్రం న్యూస్:

సమాజంలో స్వాతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు నేటికి కొనసాగుతున్న మహిళల పట్ల జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హత్యలు, అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర విఫలం చెందాయని, ఏపీ మహిళా సమైక్య అనంత జిల్లా కార్యదర్శి, ఏ, పద్మావతి ధ్వజమెత్తారు. గురువారం మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక కళామందిరంలో ఏపీ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి,ఎ, పద్మావతి, మహిళా సమైక్య నాయకులు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పద్మావతి ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఆనాడు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగా బేటి పడావో బేటి బచావో అన్న మాటలు పాలకులు పత్రికలకే పరిమితం చేశారన్నారు, ఆనాడు ప్రభుత్వం చెప్పిన మాటలు కార్యచరణకు నోచుకోలేదన్నారు. ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీలపై అరాచకాలు, దాడులు వయసుతో పరిమితం లేకుండా దేవాలయాలులో హత్యలు, దాడులు, కొందరు చేస్తూ ఉంటే, బిజెపి ప్రభుత్వం చూసిచూడనట్టు వ్యవహరించడం బాధాకరమన్నారు. మహిళల చట్టాలను అమలుపరచడంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందని ఘాటుగా విమర్శించారు. తద్వారా ప్రభుత్వ వారసులుగా ఏపీలో రాష్ట్ర ప్రభుత్వం పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం అని

మహిళలను వంటింటికే పరిమితం కావాలని, పునర్ వివాహాలు చేసుకోవద్దన్నారు. మహిళలకు విద్య అవసరం లేదని, సతీ సహగమనం శాస్త్రబద్ధం అన్నారు పవన్. పవన్ పైవిధంగా చేసన వ్యాఖ్యలు చేయడం చాలా దుర్మార్గం అన్నారు. అధికారంలోకి రాకమును 30,000 మహిళలు రాష్ట్రంలో అదృశ్యం అయ్యారని, అధికారంలోకి వచ్చాక అదృశ్యమైన మహిళల పట్ల చర్యలు ఎందుకు తీసుకోలేదని పవన్ ను వారు సూటిగా ప్రశ్నించారు. జిల్లాలోని ఏడు గుర్రాల పల్లెలో ఓ బాలికపై అత్యాచార ఘటన పైన ఇంతవరకుప్రభుత్వాలు ఏ చర్యలును తీసుకున్నారని నిలదీశారు.

మహిళలు పై అత్యాచారాలు, దాడులు,హత్యలు, అన్నింటికి కారణం గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు వెలసడం,మత్తుపదార్థాలు,గంజాయిలు ఏర్పడంతోనే ఈ ఘటనలు చోటు చేసుకున్నయని గుర్తు చేశారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక బెల్ట్ షాపులు ఏ గ్రామంలో చూసిన జోరుగా కొనసాగుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం మద్యం షాపులు, బెల్ట్ షాపులను ఆదాయ వనరులుగా చూస్తుందే తప్ప, మహిళలకు గౌరవప్రదంగా తిరిగే పరిస్థితి లేదన్నారు. మహిళలకు ఎక్కడ చూసిన అలంకరణకే పరిమితం అయ్యారే తప్ప భద్రత రక్షణ లేదన్నారు. మహిళల పట్ల దాడులు, హత్యలును, అరాచకాలు, భద్రత రక్షణ పరిరక్షణ కోసం ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిరసిస్తూ త్వరలో పోరాటాలను లేవదీస్తామని వారు ఘాటుగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మహిళ సమైక్య నాయకులు, లక్ష్మీదేవి, అనీస, బి ,జానకి, కవిత,వి, జానకి, బాగ్యమ్మ లు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించే లేని సమావేశాలు ఎందుకని..? అధికారులను నిలదీసిన సభ్యులు

**- సమావేశానికి ఇలా రావడం అలా పోవడంమే.**
**- ప్రజా ప్రతినిధులను పబ్లిక్ ను పట్టించుకోని సచివాలయం సిబ్బంది .**
**- సమావేశానికి డుమ్మ కొట్టిన అధికారులపై చర్యలుకై కలెక్టర్ సిఫారసు చేయండి....**
**- పాత్రికేయులకు సమాచారం ఇవ్వని అధికారులు.**





కుందుర్పి, అక్టోబర్ 16, జనసముద్రం న్యూస్ .

మండల సమావేశంలో ప్రజా హిత సమస్యలున పరిష్కరించని అధికారులు ఈ మెక్కుబడి సమావేశాలు మాకు ఎందుకు నిర్వహిస్తున్నారు, అని గ్రామ సర్పంచులు , సభ్యులు ఎంపీడీవో నిలదీశారు. బుధవారం మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక మండల పరిషత్ సమావేశ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీ సంకర ఆధ్వర్యంలో ఎంపీపీ, కమలమ్మ అధ్యక్షతన సమావేశం కొనసాగింది. సమావేశానికి తరచూ విద్యుత్ శాఖ, కంబదూరు, ఎక్సైజ్ శాఖ, బీసీ వెల్ఫేర్ ,తదితర అధికారులు ఒక్కసారి వచ్చిన దాఖలాలు లేవని, వీరు తరుచు దుమ్మా కొడుతున్నారని, ఈ శాఖలు అధికారులపై చర్యల కై జిల్లా కలెక్టర్ ఓ ,ఆనంద్ కు సిఫారసు చేయాలని ఎంపీడీవో ను అధికారిని సభ్యులు కోరారు. మండల సర్వసభ్య సమావేశంకు నిర్వహించే తేదీని 15న తెలియజేసే కాపీని ఉత్తర్వులు కాపీని అన్ని శాఖల అధికారులకు, ఎంపీ ,ఎమ్మెల్యే, సీఈవో, పాత్రికేయులు ,గ్రామ సర్పంచులు, యంపిటిసి, సభ్యులకు సమాచారం చేరవేయాలి ఒకరోజు ముందుగానే. కానీ అధికారుల అలసత్వం పాలకుల నిర్లక్ష్యం కొట్టు పడడంతో పాత్రికేయులకు కనీసం సమావేశం ఉందని సమాచారం చేరవేయలేదని, సమావేశానికి పాత్రికేయులు హాజరుకాకుండా పలువురు బయట నుంచి నిరసన వ్యక్తం చేశారు. ఇంతకీ అధికారులు ఉన్నట్టా లేనట్టా , కనీసం పాత్రికేయులకు సాధారణ సర్వసభ్య సమావేశం ఉందని సమాచారమే చేర వేయలేకపోతే, మీరు సమస్యలే మాకు పరిష్కరిస్తారని వారు అసహనం వ్యక్తం చేశారు. అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని, సభ్యులు హాజరుకాకుండా అనర్హ సభ్యులు హాజరు కావడం హాశాస్పదంగా ఉందని కొందరు విలేకరులు ఆందోళన చెందారు. ఆపిలేపల్లి గ్రామ సర్పంచ్ హసీనాబి అతావుల్ల మాట్లాడుతూ. రైతులు, ప్రభుత్వం కానీ ఇన్సూరెన్స్ క్లేమ్ చెల్లించకపోతే, రైతన్నలకు పంట నష్ట పరిహారం ఏ విధంగా ఇస్తారని అధికారులు సూటిగా సభ్యులు ప్రశ్నించారు. అంతేకాకుండా వర్షాలు సకాలంలో పడక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండల ఉపాధ్యక్షుడు , కే ,భీమ్ రెడ్డి మాట్లాడుతూ.సచివాలయంసిబ్బంది,ప్రజాప్రతినిధుల ను, పబ్లిక్ ను సమన్వయంతో కలుసుకోవడం లేదని, తమకు సచివాలయం సిబ్బంది రెస్పాన్స్ ఇవ్వకుండా చరవాణిలో చూడడంతో తాము ఇబ్బంది పడుతున్నామన్నారు. అధికారులు ఇలా వస్తారు అలా వెళ్ళిపోతారు సమస్యలు తీర్చేదేప్పుడుని సభ్యులు మండిపడ్డారు. ఇదేనా సర్వసభ్య సమావేశం, తూతూ మంత్రంగా సమావేశం నిర్వహించి చేతులు దులుపుకోవడం తగదన్నారు సభ్యులు తెలిపారు. . మండలంలోని మహంతపురం కుందుర్పి, నిజవళ్ళిలో ఆదారు కేంద్రాలను ఎత్తివేసారని, దీంతో ఆధార్ బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బాధలు వర్ణన తీతమని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికైనా మండల కేంద్రం కుందుర్పిలో శాశ్వతంగా ఆధార్ కేంద్రాలును ఏర్పాటు చేయాలని కోరారు. బెంగళూరు పాత బస్సు ఉదయం సమయంలో వెళ్లే సర్వీసును, కెంచంపల్లి, కదరంపల్లి, జంబుగుంపల, మీదుగా వెళ్లే సర్వీస్లు లును ఆర్టీసీ శాఖ వారు పునరుద్దించాలని అధికారుల దృష్టికి గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కొన్ని శాఖల అధికారులు సమావేశానికి గైర్హాజరు కాగా, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యకళాశాలల కోసం కోటి సంతకాల ఉద్యమం

**- పార్టీ కార్యకర్తలనుగుండెల్లో పెట్టుకుని చూసుకుంటా...**
**- సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందాం..గడికోట శ్రీకాంత్ రెడ్డి**




రామాపురం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 16

ప్రభుత్వ వైద్యశాలలను ప్రయివేటీకరించేందుకు కూటమి ప్రభుత్వం పన్నిన కుట్రలకు చెక్ పెట్టేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఉద్యమం లా చేపడుతోందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.గురువారం రామాపురం మండలంలోని హసనాపురం గ్రామం లో నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. . ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ కుట్రలను బహిర్గతం చేద్దామన్నారు .పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని భరోసా నిచ్చారు.సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని ఆయన కోరారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు పార్టీ కమిటీలన్నింటినీ పూర్తి చేసుకోవాలన్నారు.

వైఎస్ఆర్ సిపి మండల కన్వీనర్ గడికోట జనార్దన్ రెడ్డి, వైస్ ఎంపిపి రవి శంకర్ రెడ్డి, సర్పంచులు అయోధ్యాపురం నాగభూషన్ రెడ్డి, వెంకట రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజారెడ్డి, నాయకులు ఈశ్వర్ రెడ్డి,నాగేంద్ర రెడ్డి,పప్పిరెడ్డి అమరనాధ రెడ్డి,జరుగు చలమా రెడ్డి,వసంత పెంచల్ రెడ్డి, అయోధ్యాపురం వినోద్ కుమార్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ షేక్ అజీముల్లా, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, పప్పిరెడ్డి ప్రకాష్ రెడ్డి,నీలకంఠా రెడ్డి, చీకటి కోటేశ్వర నాయుడు, బాలకృష్ణ,తాండవ కృష్ణ,చీకటి సుధాకర్, ముమ్మసాని మహేశ్వరరెడ్డి,చంద్ర, యూత్ లీడర్ అయోధ్యాపురం పవన్ కుమార్ రెడ్డి, కుంచపు రవి, షేక్ వలీ, షేక్ మహబూబ్ బాష,అల్లా బక్స్, అరీఫుల్లా,తాజ హుసేన్, బాదేపల్లె కృష్ణారెడ్డి, రామిరెడ్డి, రాచపల్లె రెడ్డెప్ప రెడ్డి తదితరులు

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# గన్నవరంలో రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు పట్టించుకోని అధికారులు.

## ప్రమాదం జరిగితే ప్రాణం పోవాల్సిందే.

**గన్నవరం,నియోజకవర్గం-ఇంచార్జ్ సురేష్(జనసముద్రం,న్యూస్):అక్టోర్16**

గన్నవరం పరిధిలో గడిచిన వారం రోజుల్లో జరిగిన రోడ్డు ప్రమాదల్లో సుమారు ఐదుగురు చనిపోగా కొంత మందికి గాయాలు పాలయ్యారు. ఎన్ హెచ్ – 16 జాతీయరహదారి గన్నవరం పట్టణం నుండి వెళ్లడం అధిక ట్రాఫిక్ దీనితో నిత్యం చిన్న చితక పెద్ద స్థాయిలో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ ప్రమాదల బారిన పడి ఏంతో మంది మృత్యువాత పడి వారి కుటుంబాలు రోడ్డున పడిన సందర్భాలు లేకపోలేదు. కృష్ణాజిల్లా పరిధి బూడిమేరు కెనాల్ వద్ద మొదలవుతుంది. అక్కడ నుండి గన్నవరం విమానాశ్రయానికి సుమారు రెండు కిలోమీటర్లు దూరం ఉంటుంది. నిత్యం ఎయిర్ పోర్ట్ నుండి భారీ స్థాయిలో రాకపోకలు సాగుతున్నాయి. అక్కడ నుండి గన్నవరం ఇంకొక కిలోమీటర్. ఈ మూడు కిలోమీటర్లు పరిధిలో



ప్రధాన యాక్సిడెంట్ పాయింట్స్ కేసరపల్లి బైపాస్ లోని సవారిగూడెం జంక్షన్, దుర్గాపురం అమ్మవారి టెంపుల్, హెచ్ సి ఎల్, చైతన్య పాయింట్, గన్నవరం బస్టాండు ఏరియాల్లో ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయి.
కొన్ని పాయింట్లలో ట్రాఫిక్ సిబ్బంది ఉన్నప్పటికీ వారి నిర్లక్ష్యంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్ని చోట్ల సిబ్బంది లేక ప్రమాదాలు దీనిపై అధికారులు ఎటువంటి చర్యలు చెపట్టకపోవడం. అదేమని అడిగితే సిబ్బంది కొరత ఈ నెల 1వ తేదీ రాత్రి తొమ్మిది గంటలకు గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ లో తెల్లవారితే దసరా కారణంగా అధిక ట్రాఫిక్ సాగింది. ఆ సమయంలో ఒక్కసారె మూడు లారీలు మూడు కార్లను డికొన్న సంఘటన కిలోమీటర్లు ట్రాఫిక్ జామ్. పాయింట్లో ఉండాల్సిన ట్రాఫిక్ సిబ్బంది లేకపోవడమే ఇందుకు కారణంగా చెప్పవచ్చు. ప్రమాదం జరిగిన 20 నిముషాలకు ట్రాఫిక్ సిబ్బంది వచ్చి ట్రాఫిక్ క్లియర్ చేసిన పరిస్థితి. నిన్న దుర్గాపురం వద్ద ఒక ప్రమాదం నేడు గన్నవరం చైతన్య కటింగ్ వద్ద ఒక ప్రమాదం రెండు చోట్ల జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు మృత్యువాత అసలు డ్యూటీలో ఉన్న సిబ్బంది ఎందుకు నిలక్ష్యం వ్యవహారిస్తునట్లు. అదేమంటే మాది పెద్ద వయస్సు ఎక్కువ సేపు నిలబడలేము ఇది కారణంగా చెప్పడం. ఇలా ఎంతమంది ప్రాణాలు బలైపోవాలి అని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

# మండలనేని సోదరుల చేతుల మీదుగా బీసీల భవిష్యత్తు కి స్ఫూర్తిదాయకుడు పృథ్వీరాజ్ సాయి కి జరిగిన ఘన సన్మానం



**జనసముద్రంన్యూస్, నాదెండ్ల మండలం, అక్టోబర్ 16**

పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం నాదెండ్ల మండలంలోని గణపవరం గ్రామానికి చెందినమండలనేనిసోదరులు గత 13 సంవత్సరాల నుంచి అయ్యప్ప స్వామిదీక్ష స్వీకరించిన భక్తులకు ప్రతి సంవత్సరం అన్నప్రసాద వితరణ చేస్తూ దీక్ష స్వీకరించిన స్వాములందరి ప్రశంసలతో పాటు, ప్రజలందరి ప్రశంసలను కూడా పొందుతున్నారు. అయ్యప్ప స్వామి దీక్ష స్వీకరించిన కొంతమంది స్వాములకు ఇంటి వద్దనే ప్రత్యేక పూజలకు అవకాశం లేని భక్తుల కొరకు మండలనేని సోదరులు గణపవరం గ్రామంలోని పోలేరమ్మ తల్లి ఆలయంలో 13 ఏళ్లుగా పీఠం ఏర్పాటు చేసి అన్నప్రసాద వితరణను నిర్వహిస్తున్నారు.
ఈ సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన స్వాములకు సద్ది అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించి అక్టోబర్ 17 శుక్రవారం తో సద్ది కార్యక్రమానికి ఈ ఏడాది ముగింపు పలకనున్నారు. ఈనెల అక్టోబర్ 16న గురువారం నాడు చివరి రోజున బీసి ప్రజల అభ్యున్నత కోసం అహర్నిశలు శ్రమిస్తూ ప్రజల సమస్యలను నిరంతరం తీరుస్తూ బీసీ ప్రజలందరికీ అండగా నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న జాతీయ బీసీ సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా యువజన అధ్యక్షులు మాదాసు పృథ్వీరాజ్ సాయి స్వామి నీ మండలనేని సోదరులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. బీసీ సంఘం నాయకులు పృథ్వీరాజ్ సాయి మండలనేని సోదరుల ఆహ్వానం మేరకు బుధవారం నాడు గణపవరం గ్రామంలోని పోలేరమ్మ తల్లి ఆలయానికి విచ్చేసిన పృథ్వీరాజ్ సాయి కి మండలనేని సోదరులు మరియు పలువురు స్వాములు పృథ్వీరాజ్ సాయి స్వామికి ఘన స్వాగతం పలికారు. అనంతరం పృథ్వీరాజ్ సాయి కి, మండలలేని సోదరులు వారి చేతుల మీదుగా అన్న ప్రసాద వితరణను ఏర్పాటు చేశారు. అనంతరం బీసి ప్రజల ఉద్యమకారుడు పృథ్వీరాజ్ సాయిని, మండలనేని సోదరులు మరియు పలువురు స్వాములు ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో పృథ్వీరాజ్ సాయి మిత్రమండలి మరియు పలువురు బీసీ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో గ్రామ పంచాయితీలు బలోపేతం -సర్పంచ్ పులిబండ్ల అశోక్

**(రాజుపాలెం)(:జనసముద్రం)**

కూటమి ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలు స్వతంత్రంగా అభివృద్ధి చెందుతున్నాయని, ఉప ముఖ్యమంత్రి, మరియు పంచాయితీ రాజ్ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం సాధిస్తామని రాజుపాలెం గ్రామ సర్పంచ్ పులిబండ్ల అశోక్ అన్నారు.
మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న గ్రీన్ అంబాసడర్లకు, షెడ్ మిత్రాలకు "పచ్చదనం-పరిశుభ్రత మరియు క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్" పై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం మండల కేంద్రమైన రాజుపాలెంలోని చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రంలో (డంపింగ్ యార్డు) గురువారం జరిగింది.
ఈవోపిఆర్డీ పగడాల ముక్కంటి అధ్యక్షతన జరిగిన ఈ ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులిబండ్ల అశోక్ పాల్గొని తమ గ్రామంలో జరుగుతున్న చెత్త సేకరణ, తడి పొడి చెత్త గ్రేడింగ్ విధానం, తదనంతరం దశలవారీగా చేస్తున్న పద్ధతులను అధికారులకు, అంబాసడర్లకు వివరించారు.
కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు



ప్రోత్సాహకరంగా పాలన కొనసాగిస్తున్నారని ముందుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మాజీ మంత్రి వర్యులు స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.
ప్రతి పంచాయితీలో సంపద సృష్టి జరగాలని, పంచాయితీలు స్వతంత్రంగా బలపడాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెత్త సేకరణ సమయంలో గ్రామాల్లో ప్రజలకు ప్రతిరోజూ తడిచెత్త పొడిచెత్త వేరుచేయాలని ఓపికగా మీరే చెప్పాలని పేర్కొన్నారు.
అలాగే ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలంటే అది గ్రీన్ అంబాసిడర్ల వల్ల మాత్రమే సాధ్యమని పేర్కొన్నారు. చెత్త సేకరణ సమయంలో గృహిణిలకు మీరొక కుటుంబ సభ్యులుగా ప్లాస్టిక్ వద్దు-పర్యావరణం ముద్దు అని తెలియజేయాలని సూచించారు. ఏ గ్రామంలో ఐతే సంపూర్ణంగా చెత్తను సేకరిస్తారో ఆ గ్రామంలో వ్యాధులు వ్యాపించవని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం వల్ల వాతావరణం ఆహ్లాదంగా ఉంటుందని తెలిపారు. చెత్త సేకరణ ద్వారా ఆదాయం సృష్టించాలని, తద్వారా పంచాయితీలకు ఆర్థిక పరమైన సపోర్టు లభిస్తుందని తెలియజేశారు.
ఈ శిక్షణానంతరం జరిగిన సభా కార్యక్రమంలో కూటమి నాయకులు పగడాల శ్రీనివాసరావు, చొక్కా మల్లికార్జునరావు, దుడుకు రామారావు, కొజ్జా శ్రీనివాసరావు, గుడారి గంగారావు, కేదారి రమేష్, చిట్టెంశెట్టి గోపి, సఖినాల ధర్మారావు, మొర్రిబోయిన శ్రీనివాసరావు, చంద్రశేఖర్ నాయక్, వెంకటేశ్వర నాయక్, అధికారులు మరియు గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కలిసి కట్టుగా కృషి చేయాలి.

## బిరామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల

**బిగోకవరం. జనసముద్రం న్యూస్ అక్టోబర్ 16.**

భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా కృషి చేయాలని విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లే అవుట్ ప్రాంగణంలో గురువారం కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ బలోపేతం కొరకు బీజేపీ, రామసేన, నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి రాజానగరం, జగ్గంపేట, రంపచోడవరం మూడు నియోజకవర్గాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, రామసేన సభ్యులు, వేలాదిగా తరలివచ్చారు. తొలిత రాజానగరం, గంగవరం, వై.రామవరం, అడ్డతీగల, గండేపల్లి, పత్తిపాడు మండలాల అధ్యక్షులు ఆళ్ల శివరామ కృష్ణ, నీలాలమ్మ, ఆదివిష్ణు, వెంకన్న బాబు, రాజబాబు, వీరబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అనేక సంక్షేమ పథకాల వల్ల ఎంతోమందినిరుపేదలు లబ్ది పొందుతున్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉంటూ, పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని కోరారు, రానున్న కాలంలో భారతీయ జనతా పార్టీని ఆంధ్రప్రదేశ్లో అధికారంలోకి తీసుకువచ్చే విధంగా కష్టపడి పనిచేయాలన్నారు. కంబాల శ్రీనివాసరావు రామసేన సంస్థ ద్వారా మూడు నియోజకవర్గాల్లో పేదలకుఅనేకసేవాకార్యక్రమాలునిర్వహిస్తున్నారన్నారు. ఆయన చేరికతో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గంలో మరింత బలం పెరిగిందన్నారు. ఆయా గ్రామాల నుంచి బీజేపీ పార్టీలోకి వలసలు పెరిగాయని తెలిపారు.
అనంతరం కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీని ఆదర్శంగా తీసుకుని, ప్రజలకు మరింతసేవచేయడానికిరాజకీయాల్లోకివచ్చానన్నారు. పలు గ్రామాల నుంచి పార్టీలో చేరడానికి వందల మంది సిద్ధంగా ఉన్నారనన్నారు. క్రమశిక్షణతో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా, పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, కూటమి నాయకులు కరిబండి వెంకటేశ్వరరావు, వెంకట్, వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, పెద్దడా వెంకన్న దొర, పసల గణేష్, దేశాల నరేష్, పచ్చారి నరసింహరావు, పిల్ల సత్య





నారాయణ, వేంకటేష్, సత్యనారాయణ, సుధా, పదిలం మురళి, ప్రగాఢ ప్రభ, అచ్చారావు, నాగ రమేష్, అంజలి, రాయపాటి సత్యనారాయణ, పద్దరాజు, కర్రి మణికంఠ, మళ్ల అధిశేషు, కంబాల త్రిమూర్తులు,చల్లరావు,వీర్రాజు,దోసపాటిసుబ్బారావు ,గౌతమ్,సుజాత పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# వాసవియన్లు భవిష్యత్తు కార్యచరణకు కృషి చేయాలి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, అక్టోబర్ 16**



ప్రపంచంలోని అనేక దేశాలలో సేవలందిస్తున్న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలోని వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ, వాసవి క్లబ్ లక్ష్మి చెన్నకేశవ సభ్యులు రాబోయే నూతన సంవత్సరంలో చేయబోయే కార్యక్రమాల గురించి సమావేశమయ్యారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ మాజీ చైర్మన్ పోలూరి నరసింహరావు కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు పేదలు, పేద ఆర్యవైశ్యులు అభివృద్ధి కొరకు కృషి చేయాలన్నారు. నూతన సంవత్సరంలో చేయబోయే సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతి ఆర్యవైశ్యుడు వాసవి క్లబ్ లో చేరి సేవ చేసేలా కృషి చేయాలన్నారు.
ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు భవనారి సత్యనారాయణ, కార్యదర్శి విజయలక్ష్మిలు, వాసవి క్లబ్ పూర్వ అధ్యక్షులు పోలూరి నరసింహారావు, తిరివీధి వెంకట నాగేశ్వరరావు, మేడం నాగేశ్వరరావు, ఓరుగంటి చెన్నకేశవరావు,మేడా వెంకటలక్ష్మిలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎన్ చుండూరు సత్యనారాయణ, గంగిశెట్టి రామలింగేశ్వర రావు పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# బెస్ట్ క్వాలిటీ అవార్డు అందుకున్న కారంపూడి శ్రీచక్ర సిమెంట్స్

## వరల్డ్ స్టాండర్స్ డే సందర్భంగా భారతీయ ప్రామాణికల సంస్థ ద్వారా సర్టిఫికెట్ స్వీకరించిన శ్రీ చక్ర సిమెంట్ యాజమాన్య ప్రతినిధులు



**జనసముద్రంన్యూస్ , కారంపూడి , అక్టోబర్ 16**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణ శివారులోని వినుకొండ రోడ్డు లో గల శ్రీ చక్ర సిమెంట్స్ కు బెస్ట్ క్వాలిటీ అవార్డు దక్కింది. గత నలభై సంవత్సరాలుగా సిమెంట్స్ రంగంలో దేనిలోను రాజీ పడకుండా వినియోగదారులకు నాణ్యత కలిగిన సిమెంట్ ను అందిస్తూ ఎంతో పేరు ప్రఖ్యాతులు శ్రీచక్ర సిమెంట్స్ యాజమాన్యం దక్కించుకుందని, ఈ నేపథ్యంలో వరల్డ్ స్టాండర్స్ డే సందర్బంగా భారతీయ ప్రామాణిక సంస్థ ద్వారా బెస్ట్ క్వాలిటీ అవార్డు శ్రీచక్ర సిమెంట్స్ కు దక్కింది. ఈ తరహా అవార్డు శ్రీచక్ర సిమెంట్స్ కు దక్కటం ఇది మూడవసారి. ఈ సందర్బంగా శ్రీచక్ర ప్రతినిధులు మాట్లాడుతూ తమ సంస్థ ఎన్నో సంవత్సరాలు గా అందరిస్తూ వస్తున్నా కస్టమర్లకు, వినియోగదారులకు, పంపిణిదారులకు, మార్కెటింగ్ సభ్యులకు తాము ఎప్పుడు రుణపడి ఉంటామని ఈ సందర్బంగా వారు తెలిపారు. శ్రీచక్ర సిమెంట్స్ ఇంత క్వాలిటీ అందిస్తున్నామంటే దాని వెనుక యాజమాన్య నిరంతర శ్రమ, ఉద్యోగస్తులు కఠోర శ్రమ, ముఖ్యంగా మార్కెటింగ్ కృషి నేపథ్యంలోనే ఈ అవార్డు దక్కినట్లు అయన తెలిపారు. రానున్న రోజులలో మరింత మంచి క్వాలిటీ, నాణ్యత అందించడంలో రాజీ పడబోమని, ప్రతిఒక్క కస్టమర్లకు, వినియోగదారులకు, పంపిణిదారులకు తాము జవాబుదారిగా ఉంటామని, శ్రీచక్ర సిమెంట్స్ ఎప్పటికి నాణ్యత విషయంలో రాజీపడదని, ఎన్నో సంవత్సరాల నుండి మమ్మల్ని అదరిస్తున్న ప్రజలకు, వినియోగదారులకు, మార్కెటింగ్ వారికి ఈ సందర్బంగా శ్రీచక్ర సంస్థ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బద్దం నరసింహారెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ జిల్లా ,(అక్టోబర్.16)జనసముద్రం న్యూస్**

పోచారం మున్సిపాలిటీ పోచారంలో కీ.శే బద్దం నరసింహారెడ్డి స్వగృహమునందు వారి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ రెడ్యా నాయక్,పోచారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మందాడి సురేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్,ఘట్కేసర్ మండల మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్,ఘట్కేసర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమేష్,మాజీ కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి,మాజీ కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ,సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కుటుంబ సభ్యులు భార్య బద్దం స్వరూప,తమ్ముడు,మరదలు కీ.శే బద్దం క్రిష్ణ రెడ్డి అనిత కుమారులు – కోడళ్ళు:బద్దం జగన్మోహన్ రెడ్డి – లాస్య,బద్దం జయసింహ్మా రెడ్డి – పూజ,బద్దం విజెందర్ రెడ్డి – సుప్రీత,బద్దం ఋష్యందర్ రెడ్డి,కూతుర్ల – అల్లుండ్లు:బోయపల్లి తిరుమలత – సత్తిరెడ్డి,కోమటిరెడ్డి స్వర్ణలత – కరుణకర్ రెడ్డి,సామల అముల్య – లక్ష్మణ్ రెడ్డి,కందడి శిరీషా – విక్రమ్ రెడ్డి,చెల్లులు – బావాలు : బోయపల్లి దెషలక్ష్మి – మల్లా రెడ్డి,సుంకరి బాగ్యలక్ష్మి– వెంకట్ రెడ్డి,గూడూరు పద్మ – కిష్ట రెడ్డి,కీ.శే పున్యవతి – కీ.శే సంజీవ్ రెడ్డి.శ్రేయోభిలాషులు మరియు మనమళ్ళు – మనవారాళ్ళు,కుటుంబ సభ్యులు బందుమిత్రులు పాల్గొన్నారు.



తాజా వార్తలకోసం మా వెబ్‌సైట్ మరియు యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి మరియు సబ్‌స్క్రైబ్ చేసుకోండి
94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com
BABA FLEX PRINT & STICKER LINE

sPublished by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram